ప్రజాశక్తి
ఆదివారం 13 జులై 2025 8 పేజీలు


గుంటూరు


పల్నాడు

సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

- అర్ధరాత్రి నుండి విధులను బహిష్కరించిన పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు
- సమస్యల పరిష్కారం కోసం తమకు మద్దతుగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి
- నరసరావుపేటలో ర్యాలీ, ఎమ్మెల్యేకు వినతి

ప్రజాశక్తి-నరసరావుపేట, మంగళగిరి



నరసరావుపేటలో ర్యాలీ చేస్తున్న మున్సిపల్ కార్మికులు

తమ సమస్యల పరిష్కారం కోసం పలు ఆందోళనలు చేసినా ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా స్పందన కరువైన నేపథ్యంలో మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు శనివారం అర్ధరాత్రి నుండి సమ్మెలోకి దిగారు. మున్సిపల్ వర్కర్స్-ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఇప్పటికే పలు దశల్లో ఉద్యమించిన కార్మికులు విధిలేని పరిస్థితుల్లో ముందుగానే ప్రకటించిన విధంగా ఫెడరేషన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు ఉపక్రమించారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, గత సమ్మెకాలపు ఒప్పందాలకు జిఓలు జారీ చేయాలని, ఉద్యోగ విరమణ వయస్సును 62 ఏళ్లకు పెంచాలని, గ్రాడ్యుటీ అమలు చేయాలనే కార్మికుల ప్రధాన డిమాండ్లుగా ఉన్నాయి. వీటితోపాటు అన్ని రకాల నిత్యావసరాల ధరలు పెరిగిన నేపథ్యంలో కనీస వేతనం రూ.26 ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. సమ్మె నేపథ్యంలో పట్టణాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. నీటి సరఫరా, ఇతర సేవలకూ అవాంతరం ఏర్పడనుంది. అయితే తమ ఇబ్బందులను అర్థం చేసుకుని ప్రజలు తమ సమ్మెకు మద్దతుగా నిలవాలని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు సహకరించాలని ప్రజలకు కార్మికులు విజ్ఞప్తి చేశారు.

ఈ మేరకు శనివారం నరసరావుపేట పట్టణంలో ప్రధాన వీధుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి మద్దతు కోరారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ పల్నాడు జిల్లా గౌరవాధ్యక్షులు సిలార్ మసూద్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రం చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతున్న మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం ఏమాత్రమూ సరికాదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు షేక్ చిన్న, అల్లాబక్షు, సోమశేఖర్, కె.శ్రీను, బాలాజీ సింగ్, బి.శ్రీను, కిరణ్ కుమార్, మురళి, సామ్రాజ్యం, వెంకట్, వాసు, ఖాదర్, గౌస్, మాలిక్, సురేష్, రంగనాయకులు, కోటేశ్వరావు, షేక్ ఖాన్ పాల్గొన్నారు. మంగళగిరిలోని పాత తహశీల్దార్ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సమావేశమయ్యారు. సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వం దిగొచ్చే వరకూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాయకులు జెవి రాఘవులు, కె.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.


పొగాకు గ్రేడింగును పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

అమ్ముకోడానికి అధిక ఖర్చు..

- పొగాకు కొనుగోళ్లను వేగవంతం చేయాలి
- క్వింటాళ్‌కు రూ.12 వేలివ్వకుంటే రైతులు అప్పులపాలే
- పెదనందిపాడులోనూ కేంద్రాన్ని ప్రారంభించాలి
- కలెక్టరేట్ వద్ద రేపు రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - పెదనందిపాడు

పొగాకు కొనుగోళ్లను వేగవంతం చేయాలని, పెదనందిపాడులో పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సత్వరం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గుంటూరు కలెక్టరేట్ వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు జరిగే నిరసనకు రైతులంతా తరలిరావాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలో పొగాకు అత్యధికంగా సాగుచేసిన అబ్బినేనిగుంటపాలెం గ్రామాన్ని రైతుసంఘం నాయకులు శనివారం సందర్శించి స్థానిక రైతులతో మాట్లాడారు. పొగాకు గ్రేడింగ్‌కు, చెక్కలు తొక్కడానికి క్వింటాళ్‌కు రూ.2 వేలు ఖర్చవుతోందని, దీనికితోడు గుంటూరు వరకు తీసుకువెళ్లడానికి రవాణాకూ మరింత అధికంగా డబ్బులు వెచ్చించాల్సి వస్తోందని తమ ఇబ్బందులను రైతులు వివరించారు. అనంతరం అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో పొగాకు ఉత్పత్తుల మీద ఏడాదికి రూ.73 వేలకోట్ల ఆదాయం పన్ను రూపేణా ప్రభుత్వానికి వస్తోందని, కనీసం రూ.వెయ్యి కోట్లు కేటాయించి పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలని, క్వింటాళ్‌కు రూ.12 వేలు దక్కితేనే రైతులకు కాస్తయినా గిట్టుబాటు అవుతుందని చెప్పారు. అయితే ప్రస్తుతం రూ.9 వేలు, రూ.6 వేలకు మించి కొనడం లేదని అన్నారు. దీనికితోడు పొగాకును అమ్ముకోవాలంటే రైతులు

▶ 2లో

స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో జిఎంసికి అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో శనివారం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో గుంటూరు నగరపాలక సంస్థ స్థానం సాధించిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయని, అందులో 3 నుండి 10 లక్షల జనాభా నగరాల్లో గుంటూరు నగరం స్థానం దక్కించుకుందని పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీన న్యూ ఢిల్లీలోని విద్యాభవన్‌లో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డులను అందిస్తారని, జిఎంసి నుండి నగర మేయర్, కమిషనర్ అవార్డును స్వీకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా జిఎంసి సిబ్బందికి, ప్రజలకు, అధికారులకు కమిషనర్ అభినందనలు తెలిపారు.

మలివిడత భూసమీకరణపై పునరాలోచన?

8లో

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండను నిలిపేయాలి

ప్రజాశక్తి-గుంటూరు


సదస్సులో మాట్లాడుతున్న కెఎస్ లక్ష్మణరావు

అమెరికా వెన్నుదన్నుతో పాలస్తీనాలోని గాజాతో సహా మొత్తం అన్ని ప్రాంతాలపై 20 నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండలో సుమారు 60 వేల మంది పౌరులు మరణించారని, వీరిలో దాదాపు సగం మంది చిన్నారులు, మహిళలు ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. 'పశ్చిమాసియా పరిణామాలు - భారత్‌పై ప్రభావం' అనే అంశంపై బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ ఎన్.భావన్నారాయణ అధ్యక్షత వహించగా కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దుర్మార్గమైన దాడి, ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య జరిగిన యుద్ధం వంటి పరిణామాల ఫలితంగా పశ్చిమాసియాలోని పరిణామాలు ఆందోళనకరంగా పరిణమించాయని అన్నారు. ప్రపంచ చమురు మార్కెట్‌పై తీవ్ర ప్రభావం

▶ 2లో



సాగర్ క్రస్ట్ గేట్లకు తాకిన నీరు

ప్రజాశకి - విజయపురిసౌత్

శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతుండటంతో శనివారం సాయంత్రం 6 గంటలకు సాగర్ నీటిమట్టం 548.60 అడుగులకు చేరింది. శుక్రవారం అర్ధరాత్రికే సాగర్ జలాశయం 546 అడుగులకు చేరి నీరు క్రస్ట్ గేట్లను తాకింది. సాగర్ జలాశయంలో ప్రస్తుతం 206.7042 టీఎంసీల నీటి నిల్వ ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్బీసీకి 1,650 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి సాగర్ జలాశయానికి 62,400 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

బిడ్డల కళ్లెదుటే తల్లి సజీవ దహనం

భర్త మరణాన్ని తట్టుకోలేక అదేరోజు ఆత్మహత్య - అనాథలైన చిన్నారులు

వార్త మెయిన్‌లో



నల్లపాడు పోలీసులకు ఎస్పీ అభినందన

ప్రజాశక్తి-గుంటూరు

నేరాల పరిశోధనలో ప్రతిభ కనబరిచిన నల్లపాడు పోలీసులకు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ శనివారం అభినందనలు తెలియజేశారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల దొంగతనాలు, హత్య కేసులు, ఇతర దొంగతనాల కేసులను విజయవంతంగా చేధించి, నిందితులను అరెస్టు చేసిన నల్లపాడు సీఐ వంశీధర్ నేతత్వంలోని నేర పరిశోధన బందాన్ని జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారి సేవలను గుర్తించి ప్రశంసా పత్రాలను అందజేశారు. బాధితులకు న్యాయం చేయడం కోసం అహర్నిశలు శ్రమిస్తూ నేరాల దర్యాప్తులో విశేష కషి చేసిన సీఐ వంశీధర్‌తోపాటు, ఎస్ఐ నారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మస్తాన్, భిక్షునాయక్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు సేవలను ఎస్పీ కొనియాడారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సమిష్టిగా నేరాల నియంత్రణకు మరింత కషి చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సౌత్ డీఎస్పీ జి.భానోదయ, సీఐ వంశీధర్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైఎస్ విగ్రహానికి ముసుగు వేసి తాళ్లతో కట్టడం అన్యాయం : కాంగ్రెస్

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : యర్రబాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ముసుగు వేసి తాళ్లతో కట్టి వేయడాన్ని ఖండిస్తున్నట్లు ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ సలీం అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం నిరసనలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ప్రారంభించిన రాజశేఖర్‌రెడ్డి సేవలను గుర్తు చేసుకుంటూ ఆసుపత్రి ప్రాంగణంలో గతంలో విగ్రహం ఏర్పాటు చేస్తే ఇప్పుడు తొలగించడం ఏంటని ప్రశ్నించారు. వైద్యశిబిరం నిర్వహించినట్లు చెబుతున్నారని, శిబిరానికి విగ్రహం ఏమి అడ్డమని అన్నారు. విగ్రహానికి ఉన్న ముసుగు తొలగించి, పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆర్.హనుమంతరావు, షేక్ మున్ని, కె.కృష్ణచౌదరి, షేక్ పఠాన్ సుభాని, డి.శామ్యూల్ పాల్గొన్నారు.

బాబా రామ్‌దేవ్‌కు భూములివ్వడం నేరం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : నకిలీ మందులు ఆహార ఉత్పత్తులు ఉత్పత్తి చేస్తున్న బాబా రామ్‌దేవ్‌కు అన్నమయ్య జిల్లాలో ఖరీదైన ప్రభుత్వ భూములు కట్టబట్టడం, పుట్టపర్తి సాయిబాబా శత జయంతిని ప్రభుత్వమే నిర్వహించడానికి ఉత్తర్వు జారీ చేయడంలో కూటమి ప్రభుత్యం పునరాలోచన చేయాలని కోరుతూ శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రభాకర చౌదరికి హేతువాద, నాస్తిక సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ నకిలీ ఆహార ఉత్పత్తులు మందులు విక్రయంలో సుప్రీం కోర్టు సైతం చీవాట్లు పెట్టారని, అటువంటి బాబాకు హార్సిలీ హిల్స్ భూములు కట్టబెట్టడం చట్టరీత్య నేరం అని అన్నారు. అలాగే కరువు ప్రాంతాలకు నీటి సరఫరా ఇచ్చే ముసుగులో భక్తి ముసుగులో అనేక అకఅత్యాలకు పాల్పడ్డారని అటువంటి పుట్టపర్తి బాబా శత జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని జీవో విడుదల చేయడం ద్వారా సమాజానికి ఏ విధమైన సంకేతాలు ఇస్తున్నారని ప్రశ్నించారు. తక్షణమే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాస్తిక సమాజం కార్యదర్శి జె.సత్యనారాయణ, మోతుకూరి అరుణ కుమార్, వై.జగన్ మోహనరావు, సుశృత్ పాల్గొన్నారు.



సెలవు రోజుల్లో తరగతుల్ని అడ్డుకోవాలి

భాష్యం విద్యా సంస్థల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ నిబంధనలకు పాటించకుండా సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించటాన్ని నిరశిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం స్థానిక భాష్యం విద్యాసంస్థల వద్ద ఆందోళణ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్.సమీర్ మాట్లాడుతూ సెలవు రోజు కూడా తరగతులు ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించినందుకు ఎస్ఎఫ్ఐ నాయకులపై పోలీసులు, భాష్యం యాజమాన్యం దౌర్జన్యానికి పాల్పడిందన్నారు. సెలవు రోజుల్లో కూడా విద్యార్థులను మానసికంగా ఇబ్బంది పెడుతున్న యాజమాన్య తీరు సరికాదని అన్నారు. మరోవైపు విద్యార్థులను ఇబ్బందికి గురి చేస్తున్నా అధికారులు, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవట్లేదన్నారు. వారానికి ఒక్క రోజు సెలవుదినంగా పరిగణించిన ప్రభుత్వమే కార్పొరేట్లకు కొమ్ము కాస్తుందని అన్నారు. విద్యాహక్కు చట్టాలను, విద్యారంగాన్ని నాశనం చేస్తుందన్నారు. రెండో శనివారం, ఆదివారం, ఇతర సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి యశ్వంత్, సహాయ కార్యదర్శి షంషీర్, ఉపాధ్యక్షులు సుభాని, రాకేష్, నాయకులు నాగ ప్రవీణ్, ఆరిఫ్, ఇర్ఫాన్, గోపి, సుజిత్, మహమ్మద్ నాసర్, గిరీష్, అన్వర్, భాను, అభి పాల్గొన్నారు.

ఈనెల 17న ఎఎన్‌యు ఐసెట్ ప్రవేశ పరీక్ష

23న ఇంజినీరింగ్ పరీక్ష - 19 నుంచి పీజీ సెల్ఫ్ ఫైనాన్స్ సీట్ల భర్తీకి పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంబీఏ జనరల్, ఎంబీఏ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఎంబీఏ హెచ్‌ఆర్ఎం,ఎంబీఏ ఇంటర్నేషనల్ బిజినెస్,ఎంబీఏ టూరిజం ట్రావెల్ మేనేజ్మెంట్ కోర్సుల లోని సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరి సీట్ల భర్తీకి ఈనెల 17న ఐసెట్ ప్రవేశ పరీక్ష (ఎఎన్‌యు ఐసెట్) జరుగుతుందని పీజీ ప్రవేశాల సంచాలకులు ప్రొఫెసర్ పి.బ్రహ్మాజీరావు శనివారం తెలిపారు. ఎఎన్‌యు ఇంజినీరింగ్ కళాశాలలో డ్యూయల్ డిగ్రీ విధానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్,డేటా సైన్స్ కోర్సులలో సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరి సీట్ల భర్తీకి ఈనెల 23న ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష (ఎఎన్‌యు ఇంజినీరింగ్) జరుగుతుందని చెప్పారు. ఐసెట్ ప్రవేశ పరీక్షకు 120 మంది, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షకు 200 మందికి పైగా దరఖాస్తు చేశారని తెలిపారు. విశ్వవిద్యాలయం క్యాంపస్ కళాశాలలోని పలు పీజీ కోర్సులలోని సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరి సీట్ల భర్తీ ఈనెల 19 నుంచి పీజీ ప్రవేశ పరీక్షలు జరుగుతాయన్నారు. పీజీ కోర్సుల సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరీ సీట్లలో ప్రవేశం పొందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రాద్నుఅ్నరు. ఈ పరీక్షలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం విశ్వవిద్యాలయంలోని పీజీ ప్రవేశాల కార్యాలయాన్ని సంప్రదించాలని, పరీక్షలు విశ్వవిద్యాలయంలోని ప్రవేశాల కార్యాలయంలో జరుగుతాయని తెలిపారు.



నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థులతో డిఆర్ఎం, ఇతర అధికారులు

రోజ్‌గార్ మేళాలో 76 మందికి నియామక పత్రాలు

ప్రజాశక్తి-గుంటూరు : దేశ వ్యాప్తంగా రోజ్‌గార్ మేళాలో భాగంగా గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో రైల్వేలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు స్థానిక గుంటూరు రైల్వే స్టేషన్‌లోని రైల్‌మహల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన డివిజనల్ రైల్వే మేనేజర్ సుదేష్ణ సేన్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఎంపికైన 76 మందికి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 47 ప్రదేశాల్లో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా 51వేల మందికి నియామకపత్రాలు అందించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంటూరు, సికింద్రాబాద్, గుంతకల్‌తో సహా 47 ప్రదేశాలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జాతీయ స్థాయిలో 16వ రోజ్‌గార్ మేళాను ప్రారంభించిన కార్యక్రమాన్ని ఇక్కడ వీక్షించారు.

విద్య ద్వారానే పద్మశాలీల అభ్యున్నతి

ప్రజాశక్తి-గుంటూరు : పద్మశాలి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ 4వ వార్షికోత్సవం శనివారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో రాష్ట్ర అధ్యక్షులు జీవీఎస్ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ప్రధాన కార్యదర్శి రాపతి వెంకటరావు, కోశాధికారి టి.చంద్రశేఖర్ నివేదికలను ఆమోదించారు. డాక్టర్ కొల్లి జయకృష్ణ మాట్లాడుతూ విద్య ద్వారానే జాతి అభివృద్ధి జరుగుతుందని, ఐకమత్యం ద్వారా సమస్యలు పరిష్కరించుకోగలమని చెప్పారు. ఇటీవల ఎంబిబిఎస్ సీట్లు పొందిన విద్యార్థికి రూ.30 వేలను డాక్టర్ అందె వెంకటేశ్వరరావు అందించారు. నేషనల్ వెయిట్ లిఫ్టింగ్‌లో ద్వితీయ స్థానం పొందిన బిట్రా రోచస్మతికి రూ.30 వేలు, 13 ఏళ్ల విభాగంలో బాలుర షటిల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ పి.నౌమన్‌కు రూ.10 వేలు అందించారు. జానపద గేయాల ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన సోమిశెట్టి సరళ, యోగా ద్వారా గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించిన సిహెచ్ వసంత లక్ష్మిని సత్కరించారు.

అమ్ముకోడానికి అధిక ఖర్చు..

(మొదటి పేజీ తరువాయి)

అదనంగా ఖర్చు పెట్టాల్సి వస్తోందని, ఈ ఆర్థిక ఇబ్బందులను తొలగించడానికి పెదనందిపాడులోనే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రాన్ని ఏర్పాటు చేస్తిమని ఎమ్మెల్యే, మార్క్‌ఫెడ్ అధికారులు పలుమార్లు హామీనిచ్చినా మాట తప్పారని విమర్శించారు. ఈ ప్రాంత రైతులు గతంలో మిర్చి పంట సాగు చేసి అధికంగా నష్టపోయారని, ఇప్పుడు పొగాకు ద్వారా కూడా నష్టపోతే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోతారని అన్నారు. ఈ అంశాలను ప్రభుత్వం, అధికారులు గుర్తించి సత్వరం చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు కె.వెంకటశివరావు, ఎన్.రాజేంద్ర, పి.శేషగిరిరావు, ఎం.అప్పారావు, ఎం.నాగేశ్వరరావు, ఎం.వెంకటేశ్వర్లు, జె.కోటేశ్వరరావు, వి.రాజేష్ పాల్గొన్నారు.

పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండను నిలిపేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పడిందని చెప్పారు. అమెరికాకు దీర్ఘకాలిక రాజకీయ, ఆర్థిక లక్ష్యాలు ఉన్నాయని, వాటిలో భాగంగానే అమెరికా తన రక్షణ రంగ ప్రయోజనాల కోసం ప్రపంచంలో యుద్ధాలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. అనేక దశాబ్దాలుగా భారత్ అవలంబించిన విదేశాంగ విధానాన్ని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పక్కన పడేసిందని, అమెరికా కనుసన్నల్లో మన విధానం ఉండటం దేశ ప్రయోజనాలకు హానికరమని చెప్పారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ అమానుష దాడిని వెంటనే నిలిపివేయాలని, భారత్ స్వతంత్రమైన విదేశాంగ విధానాన్ని భారత్ అనుసరించాలని సదస్సు ఏకగ్రీవంగా తీర్మానించింది. సదస్సులో వివిధ సంస్థలు, సంఘాల తరపున ప్రొఫెసర్ ఎన్. వేణుగోపాలరావు, ప్రొఫెసర్ అంజిరెడ్డి, డాక్టర్ కొల్లా రాజమోహన్, వి.వి.కె.సురేష్, ఎన్.తాండవకృష్ణ, విశ్రాంత ఇంజినీర్ జి.వెంకట్రావు, జి.నాగేశ్వరరావు, ఎ.హరి, ఎన్.సదాశివ రావు, అబ్దుల్ సలీం, కె.నళినీకాంత్, ఎమ్.ఎ.చిస్టీ, కె.శ్రీనివాస్, ఎమ్.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలకు ఆహ్వానం

ప్రజాశక్తి-గుంటూరు

ఎన్జీరంగా సాహిత్య పురస్కారాలు 2025' కు రచయిత్రుల నుండి కథా సంపుటాలను పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు ఆచార్య ఎన్జీరంగ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ జక్కంపూడి సీతారామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు, ఇతర రాష్ట్రాలు, దేశాలలో స్థిరపడిన వారు కూడా సంపుటాలు పంపవచ్చన్నారు. మొదటి బహుమతి రూ.10వేలు, రెండో బహుమతి రూ.5వేలు ఇస్తామని, తమ కథా సంపుటాలు 4 ప్రతుల చొప్పున డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, 202 శ్రీ వెంకట సాయి రెసిడెన్సి, 2వ లైను, రామయ్య నగర్, ఒంగోలు 523002 ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఫోన్ నెంబర్ 9849799711 పంపాలని కోరారు. ఆగస్టు 9వ తేదీలోగా పంపించాలని, నవంబర్ 7న గుంటూరులో జరిగే ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు. ఇతర వివరాల కోసం డాక్టర్ జక్కంపూడి సీతారామారావు 9849497739, డాక్టర్ వెన్నిశెట్టి సింగారావు 93930 15584, డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు 98483 51517 లకు సంప్రదించాలని తెలిపారు.

రేపు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుని జిల్లా పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచంద్రరావు ఈనెల 14న గుంటూరు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమం, సాధికారత అధికారి యు.చెన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టర్ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో జిల్లా ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులతో, కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, శాఖాపరమైన అంశాలు, ఇతర అంశాలపై సమీక్ష చేస్తారన్నారు.

పంటలకు బీమా చేయించండి

జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు

ప్రజాశక్తి - దుర్గి

వర్షం మీద ఆధారపడి మండే పంటలకు బీమా చేయించాలని పల్నాడు జిల్లా వ్యవసాయ అధి కారి ఎం.జగ్గారావు అన్నారు. దుర్గి మండలం లోని అడిగొప్పల గ్రామంలో శనివారం పత్తి పంట ను పరిశీలించారు. ఆయన రైతులతో మాట్లాడుతూ వర్షం ఆధారిత పంటలకు ఎకరా పంటకు రూ.3 లక్షలకు గాను రూ.1900ల బీమా చెల్లించినట్లయితే పంట వలన జరిగే నష్టాలను ప్రభుత్వమే భరిస్తుందని అన్నారు. పత్తి పంటకు ప్రస్తుతం పచ్చ దోమ ఆశించిందని దీని నివారణకు అసెటమిప్రైడ్ లీటర్ నీటికి గ్రాము కలిపి పెంచికారి చేయాలన్నారు. లోటు వర్షపాతం వల్ల ప్రతి మొక్కలు వడలి పోతున్నాయని మొక్కలు బెట్టను తట్టుకోవడానికి మల్టీకే 19:19:19 ఒక కేజీ మందులు 100 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. మాచర్ల వ్యవసాయ సంచాలకులు జగదీశ్వర్ రెడ్డి, దుర్గి మండలం వ్యవసాయ అధికారి అమీర్ రెడ్డి, ఉద్యానవన అధికారి సాంబశివ నాయక్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

లైంగిక దాడి కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

అభంశుభం తెలియని యువతిపై అత్యాచారం చేసిన ఘటనలో ముద్దాయికి రిమాండ్ విధించారు. చాలాకాలంగా పరారీలో ముద్దాయి గోపిని రూరల్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాలు ప్రకారం 2022లో తమిళనాడు రాష్ట్రం నుంచి కొందరు కూలి పనుల నిమిత్తం తెనాలి అంగలకుదురు గ్రామానికి వలస వచ్చారన్నారు. స్థానికంగా మతి స్థిమితం లేని ఓ యువతిపై తమిళ నాడు బృందంలో యువకుడు ఆరు గోపి(35) అత్యాచారం చేసినట్లు తెలిపారు. అప్పటి తెనాలి రూరల్ పోలీసులు గోపీ పై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో ఛార్జ్ షీట్ దాఖలైందన్నారు. వాయిదాలకు హాజరవుతున్న తరుణంలో ముద్దాయికి శిక్షపడుతుందనే భయంతో ఊరువిడిచి పరారయ్యాడు. ఆ కేసులో ముద్దాయిపై జిల్లా న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేయగా తమిళనాడులోని పొదిరి గ్రామ పరిసర ప్రాంతాల్లో ముద్దాయి ఆచూకీ కనుగొని శనివారం గుంటూరు కోర్టులో హాజరు పరిచినట్లు తెనాలి రూరల్ ఎస్సై ఆనంద్ తెలిపారు. న్యాయస్థానం అతనిపై 15 రోజులు రిమాండ్ విధించినట్లు చెప్పారు. ముద్దాయిని వెతికి పట్టుకోవడంలో ముఖ్య పాత్ర పోషించిన ఎస్ఐ డి.శ్రీనివాసరావు, ఎఎస్ఐ వెంకటరమణ, కానిస్టేబుల్ సుబ్బారెడ్డిని తెనాలి డిఎస్పి జనార్ధనరావు, రూరల్ సిఐ ఉమేష్ అభినందించారు.

మహిళ మెడలో ఆభరణాల చోరీకి యత్నం

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్

ఎమ్‌టిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన అమ్మిశెట్టి బాబురావు భార్య లక్ష్మి కాంత మెడలో బంగారు తాడు చోరికి యత్నించిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున 2:30 ప్రాంతంలో చోటుచేసుకుంది. అర్ధరాత్రి అందరూ ఆదమరిచి నిద్ర పోతున్న సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు బాబురావు ఇంటిలో చొరబడి భార్య లక్ష్మి కాంత మెడలో బంగారు తాడు చోరికి యత్నించగా అప్రమత్తమైన మహిళ కేకలు వేయడంతో దుండగులు పారిపోయారు. బాధితురాలు తాడేపల్లి పోలీస్ స్టేషన్ లో జరిగిన ఘటనపై ఫిర్యాదు ఇచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - తెనాలి



చికిత్స పొందుతూ మృతి చెందిన గుర్తు తెలియని వ్యక్తి

రైల్లో నుండి జారి పడి గాయాలపడిన గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు పొన్నూరు మండలం ఆలూరు లెవల్ క్రాసింగ్ వద్ద శుక్రవారం రాత్రి 50 నుండి 55 ఏళ్ల మధ్య వయస్కుడు రైల్లో నుండి జారి పడి గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108లో గుంటూరు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. వైద్యశాల నుండి వచ్చిన సమా చారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెనాలి జీఆర్పీ ఎస్ఐ జి. వెంకటాద్రి తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - వినుకొండ

విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలోని ఆవరణ లో యెండ్లూరి లక్ష్మణ కిషోర్, కష్ణవేణి దంపతుల కుమారుడు యెండ్లూరి స్నేహిత్ పుట్టిన రోజు సందర్భంగా తాతయ్య నాయనమ్మ యెండ్లూరి శేషగిరిరావు, కష్ణకుమారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దాతల సహకారంతో నేడు 88 వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. జి నాగేంద్రుడు, బిపి ఎస్ సుందర్‌రావు, వైవి సుబ్బయ్య శర్మ, అవ్వారు కోటేశ్వరరావు, కేకష్ణమూర్తి, పి నారా యణరావు, ఎం.విశర్మ, దాసు, శంకరరావు, దీక్షితులు, గోపీ చంద్, వెంకటస్వామి, కోటయ్య పాల్గొన్నారు.

జీవనజ్యోతి స్వచ్ఛంద సేవా సొసైటీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

జీవనజ్యోతి స్వచ్ఛంద సేవ సొసైటీ కార్యాలయాన్ని స్థానిక రైలు పేటలో టిటిడి ప్రచారం మండలి అధ్యక్షుడు డాక్టర్ మిర్యాల వెంకట రమణయ్య చేతుల మీదుగా ప్రారం భించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మందా వెంకటరావు మాట్లాడుతూ వినుకొండ లోని ప్రజానీకానికి, పేద కళాకారులకు కృతజ్ఞతలు తెలుపుతూ మా సంస్థ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే, మహాకవి గుర్రం జాషువా, నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా ఆశయాలతో ప్రారం భించామన్నారు. పది సంవత్సరాలుగా ఎన్నో సేవలు అందించి ప్రముఖుల ప్రశంసలు అందు కోవటం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 10న గురుపూజోత్సవం సందర్భంగా విజయ వాడలో సేవా సామ్రాట్ బిరుదు అందిం చడం మేము చేసిన సేవలను వివిధ రంగాలలో ఉన్న ప్రముఖులు గుర్తించి అవార్డులు అందించ నున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ రాష్ట్ర వైద్య మిత్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి, సంస్థ కార్యదర్శి సురభి దేవసహాయం, యడ్ల పల్లి రమణయ్య, ధర్నాసి కోటి పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో నివసిస్తున్న పొతూరి సోమయ్య (70) గత కొద్ది కాలంగా మానసిక సమస్యలతో అనారోగ్యానికి గురై బాధపడుతున్నాడు. మే18వ తేదీన గ్రామంలో జరిగిన జ్యోతి మహోత్సవంలో పాల్గొన్నాడు. ఆ తర్వాత కనిపించలేదు. ఆయన భార్యపాతూరి శివనాగేంద్రం శనివారం పెద కాకాని పోలీసులను ఆశ్రయించడంతో వారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్.నెం. 283/2020

1) గట్టా సూర్యనారాయణ (లేటు)
2) గట్టా హేమకుమార్ .... వాది

ఎదిరి

మిట్టపల్లి రామారావు (లేటు) అండ్ 9 ఇతరులు .... ప్రతివాదులు

1) మిట్టపల్లి సత్యవతి, భర్త : లేటు రామారావు, హిందు, వయస్సు 83 సం॥లు, 2వ ప్రతివాది
2) మిట్టపల్లి శివకుమార్, తండ్రి లేటు రామారావు, హిందు, వయస్సు 58 సం॥లు, 4వ ప్రతివాది
3) మిట్టపల్లి శరత్‌బాబు, తండ్రి : లేటు రామారావు, హిందూ, వయస్సు 55 సం॥లు, 5వ ప్రతివాది
4) మిట్టపల్లి నాగరాజ లక్ష్మి, భర్త : హరిప్రసాదరావు, హిందు, వయస్సు 63 సం॥లు, 6వ ప్రతివాది
5) కూనల రేణుక దేవి, భర్త : లేటు ఓంకార్ గుప్తా, హిందు, వయస్సు 61 సం॥లు, 7వ ప్రతివాది

నివాసం డోర్ నెం : 25-1-52, ఓల్డ్ క్లబ్‌రోడ్డు, పువ్వాడవారి వీధి, నియర్ అన్న శ్రీనివాస కళ్యాణ మండపం, కొత్తపేట, గుంటూరు.- 522001.

చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను, తీసుకొనకుండా కావాలని కాలయాపన చేయుచున్నారని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డరు ప్రకారం ది. 21-7-2025 ఉదయం 10-30 గం॥లకు 2, 4, 5, 6, 7 ప్రతివాదులైన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ముందు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆదేశానుసారం)

వాయిదా : 21-7-2025
స్థలం:చిలకలూరిపేట.

డి.వి.నాగరాజు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట. సెల్ : 9849361677

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్. నెం. 97/2024

బూతుకూరి హైమావతి .... వాది

ఎదిరి

తాటిపర్తి శ్రీనివాసరెడ్డి అండ్ 6 గురు ఇతరులు .... ప్రతివాది

కొల్లి లక్ష్మి, భర్త: భద్రారెడ్డి, హిందు, వయస్సు 61 సం॥లు, నివాసం : మల్లిఖార్జునపల్లి, మన్‌పల్లి మండలం, మెదక్ జిల్లా, తెలంగాణా రాష్ట్రం.

చిలకలూరిపేట ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో పై నెంబరు దావాలో శ్రీ కోర్టు వారు 3వ ప్రతివాది అయిన మీకు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపినను, తీసుకొనకుండా కావాలని కాలయాపన చేయుచున్నా రని వాది కోరిన దరిమిలా శ్రీ కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని సూచన చేసివున్నారు. సదరు ఆర్డరు ప్రకారం ది. 28-7-2025 ఉదయం 10-30 గం॥లకు 3వ ప్రతివాది అయిన మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి ముందు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున పిటీషన్ తీర్మానించబడునని తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఆదేశానుసారం)

వాయిదా : 21-7-2025
స్థలం:చిలకలూరిపేట.

డి.వి.నాగరాజు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట. సెల్ : 9849361677

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. నెం. 8/2025 ఇన్ ఓ.యస్. నెం. 31/2020

బిట్వీన్ :
దర్శి శ్రీదేవి ... డిహెచ్‌ఆర్ / వాది

మరియు

కూనాగు భాస్కరరరావు .... జెడిఆర్ / ప్రతివాది

టు :
కూనాగు భాస్కరరావు, తండ్రి శ్రీ రంగయ్య, హిందువు, వయస్సు 55 సం॥లు, అడ్రస్ : హౌస్‌నెం.5-53, పిడుగురాళ్ళ టౌన్ & మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు ఎగ్జిక్యూటివ్ పిటీషన్‌ను డిహెచ్‌ఆర్ ప్రామిసరీ నోటు దావా డిక్రీ అమలు నిమిత్తం మీపై దాఖలు చేయగా, సదరు పిటీషన్‌లో పై కోర్టువారు పలుమార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొని వుండలేదు. కావున పైన తెలిపిన ఇ.పి.లో మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనుటకు శ్రీ కోర్టువారు ది. 18-7-2025 వ తేదీన వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు ఇ.పి.ని మీ పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

ఉడతా కోటేశ్వరరావు,
అయాజ్ అహ్మద్,
అడ్వకేట్స్,
పిడుగురాళ్ళ, పల్నాడుజిల్లా.

వేలం ప్రకటన

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం.182/2022 ఇన్ ఒ.యస్.నెం.495/2019

బిట్వీన్:
బత్తుల నాని. ...డి.హెచ్.ఆర్.

మరియు

ముత్తినేని నిర్మలా దేవి. ...జె.డి.ఆర్.

పై నెంబరు ఇ.పి.లో యిస్తిహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి యెదుట **ది.30-07-2025న ఉ.గం.10-30ని.లు** లగాయతు వేలం వేయబడును. కావలసినవారు వేలం పాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. ఇతర వివరాలకు శ్రీ కోర్టు నాజరు గారి వద్ద గాని,డి.హెచ్.ఆర్. న్యాయవాది గారి వద్ద గాని తెలుసుకొనవచ్చును.

Schedule: Guntur Dt, Tenali Reg. Dt, Tenali (West) Sub-Dt. ilaka, Tenali Mandal, Sangam Jagarlamudi Grama Panchyat Area, Sangam Jagarlamudi Grama D.No.128B2, Minijumale is bounded by : **East:** Joint Pathway, 22-9Ft., **South:**Kocharla Sankara Rao's Site,39-3Ft. **West:** Kaarumuru Venkata Reddy's eves water site, 22-8Ft., **North:** Panchayat Bazaar, 45-8Ft. Within these boundaries an extent of 102 1/2Sq. yards equivalent to 85-5 meters of house site with tiled house bearing door No.1-33 with all easement right therein.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)

DHR value: Rs.8,00,000/-
Amin Value:Rs.12,00,000/-
Market value : Rs.8,60,500/-
Proclamation and sale on:30.07.2025.
Further hearing: 06.08.2025.

పరిశా రవీంద్ర బాబు, డి.హెచ్.ఆర్.తరపు అడ్వకేట్
తెనాలి, గుంటూరు జిల్లా. సెల్: 9848356442

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు
పర్చూరు
IP. 11/2024

Between :-
వెంగలశెట్టి సాంబశివరావు .....పిటీషనర్

V/s

గోరంట్ల రాంబాబు మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్

To
R5) నాగభైరు ఉషారాణి
W/o శ్రీనివాసరావు, R/o నాగభైరువారి పాలెం, చిలకలూరిపేట మండలం, పల్నాడు జిల్లా

పై నెంబరు గల పిటీషన్ మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు IP నోటీసులు పంపిననూ చేర నందున ఈ ప్రకటన ద్వార మీకు తెలియజేయునది ఏమనగా ది:21-07-2025న ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది . లేనియెడల మీ పరోక్షమునందు పిటీషన్ విచారించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వాయిదా తేది: 21-07-2025 ఇట్లు

వెంగలశెట్టి తిరుమలరావు
కారుమూడి ధనలక్ష్మి
న్యాయవాదులు, పర్చూరు.

IN THE COURT OF THE MACT CUM CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD, TELANGANA
O.P. NO. 2824 OF 2024

Between:
Dande Lakshmi Prasanna & Others ...Petitioners

AND

Dande Lakshmaiah & Others ...Respondents

To,
1. Dande Lakshmaiah, S/o. Venkateswarlu Dande Age: 40 Years, Occ: Auto Driver, R/o. Arugyapuram, 3rd Line, Guntur Dist.
2. Palla Manikanta, S/o Koteswara Rao Age: Major, Occ: Auto Owner R/o: 10-324, Main Road Rentachintala, Guntur, Dist, A.P. -522612..R2

Whereas the above named Petitioners have filed the above O.P. against you and another for grant of compensation under the M.V. Act.
Please take notice that the above O.P. stands posted to 11-08-2025 for your appearance, you are required to appear before Hon'ble Court at10:30 am on the above date either in person or through an advocate, failing which the matter will be decided exparte

// BY ORDER OF THE COURT//

C. SATISH KUMAR REDDY
ADVOCATE
Plot No: 36/1#3-125/36, Shanthinagar Colony, Uppal, Hyderabad-39
Cell: 9440039530

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 209/2025
IN
O.S No :20/2017

పుట్టా రత్తమ్మ ....పిటిషనర్ / వాది

మరియు

కారుసాల సింగమ్మ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు మరియు ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్, 17&18

To
1) కుక్కపల్లి సరస్వతి
D/o లేటు శ్రీనివాస చక్రవర్తి **(R-17)**
2) నామన దేదీత్య D/o శేషగిరిరావు **(R-18)**
C/o నామన శేషగిరిరావు విజ్ఞాన్ యూనివర్సిటీ, వడ్లమూడి గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు దావాలో పిటీషనర్ దాఖలు చేసిన పిటిషన్ గురించి ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని తేది 31-07-2025న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినది.

వాయిదా తేది : 31-07-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//

అద్దంకి
12-07-2025 ఇట్లు

జి.అంజిరెడ్డి, బిఏ.బి.ఎల్.,
పిటీషనరు తరుపు అడ్వకేట్,
అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 210/2025
IN
O.S No:20/2017

పుట్టా రత్తమ్మ .... పిటిషనర్ / వాది

మరియు

కారుసాల సింగమ్మ మరియు ఇతరులు
...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు మరియు ప్రపోజ్డ్ రెస్పాండెంట్స్, 17&18

To
1) కుక్కపల్లి సరస్వతి
D/o లేటు శ్రీనివాస చక్రవర్తి **(R-17)**
2) నామన దేదీత్య D/o శేషగిరిరావు (**R-18)**
C/o నామన శేషగిరిరావు విజ్ఞాన్ యూనివర్సిటీ, వడ్లమూడి గ్రామం మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నంబరు దావాలో పిటీషనర్ దాఖలు చేసిన పిటిషన్ గురించి ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని తేది 31-07-2025 న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినది.

వాయిదా తేది : 31-07-2025

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో//

అద్దంకి
12-07-2025 ఇట్లు

జి.అంజిరెడ్డి, బిఏ.బి.ఎల్.,
పిటీషనరు తరుపు అడ్వకేట్,
అద్దంకి



కవికమలారామ్‌ను సత్కరిస్తున్న ప్రముఖులు

కవి కమలారామ్‌కు ఎన్టీఆర్ అవార్డు

ప్రజాశక్తి - వినుకొండ

సాహితీరంగంలో తను చేసిన సేవలను గుర్తించి శనివారం హైదరాబాదు త్యాగరాయగాన సభలో తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు పురస్కారాన్ని పట్టణానికి చెందిన జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు, జాషువా సమాఖ్య గౌరవ అధ్యక్షులు, రచయిత అయిన కమలారామ్ కి అందించడం జరిగిందని తెలుగు వెలుగు సాహితీ వేదిక సంస్థ జాతీయ అధ్యక్షులు రాజకుమార్, జాతీయ కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి గంగా శ్రీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ అవార్డు తోపాటు గోల్డ్ మెడల్, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగిందని వారు తెలిపారు. ఎన్టీఆర్ అవార్డు పొందిన కమలారామ్‌ను పట్టణానికి చెందిన కవులు, కళాకారులు ప్రముఖులు, మిత్రులు, జనవిజ్ఞాన వేదిక నాయకులు, జాషువా సమాఖ్య కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు.

నేడు పల్నాడు జిల్లా అండర్ -13 చెస్ పోటీలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పల్నాడు జిల్లా అండర్ - 13 చెస్ పోటీలును నిర్వహిస్తున్నట్లు పల్నాడు డిస్ట్రిక్ట్ చెస్ డెవలప్‌మెంట్ అసోసియోషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంట్రీ ఫీజు 300తో మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఆదివారం పోటీలను నిర్వహిసున్నట్లు తెలిపారు. 2012 ఆ తర్వాత పుట్టినవారు ఎవరైనా ఈ టోర్నమెంట్ లో పాల్గన వచ్చునని, మొదటి 2 స్థానాలలో నిలిచిన ఇద్దరు బాలురు, ఇద్దరు బాలికలను ఆగస్టు 2, 3 తేదీలలో మచిలీపట్నంలో జరిగే రాష్ట్ర స్థాయి అండర్-13 ఓపెన్ చెస్ పోటీలకు పంపబడ తారు. ఎంపికైన క్రీడాకారులు పల్నాడు జిల్లా తరపున రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు వీరికి ఉచిత ప్రవేశం లభిస్తుందని తెలియజేశారు. ఈ పోటీలు బాలురు, బాలికలకు వేర్వేరుగా నిర్వహించబడతాయని, అండర్-9, అండర్-11 వయసు విభాగంలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి మెడల్స్ అందజేస్తారు.



కృష్ణా నదిలోకి విడుదల చేసిన 20077 క్యూసెక్కుల నీరు

టైల్‌పాండ్ ప్రాజెక్టులో 0.77 ఎంయుల విద్యుత్ ఉత్పత్తి

ప్రజాశక్తి - రెంటచింతల

సత్రశాలలోనే కష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టైల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.77 ఏంయుల విద్యుత్తు తయారైనట్లు ఎస్ ఈ వెంకట రమణ తెలిపారు. రెండు క్రస్ట్ గేటు ద్వారా 11320 క్యూసెక్కులు టైల్ రేస్ ఛానల్ ద్వారా 8757 మొత్తంగా 20077 క్యూసెక్కుల నీటిని కృష్ణా నదిలోకి విడుదల చేస్తున్నామన్నారు రిజర్వాయర్లో 7.080 నీరు ఉందన్నారు.

మరమ్మతుల పేరుతో తరచూ కోతలు

విద్యుత్ సరఫరాకు అంతరాయాలతో అవస్థ పడుతున్న ప్రజలు



చెట్టు మధ్యలో నుండి వెలుతున్న విద్యుత్ మెయిన్ వైర్లు



విద్యుత్‌వైర్లకు అల్లుకుపోయిన మొక్కతీగను తొలగిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - మాచర్ల

మరమ్మతులు పేరుతో ప్రతినెల రెండవ శనివారంతో పాటు నెలలో మరో రెండు, మూడు రోజులు విద్యుత్ శాఖ మాచర్ల పట్టణంలో కరెంటు కోతలు విదిస్తుంది. అనధికార కోతలు కూడా జతవటంతో గంటల తరబడి కరెంటు సరఫరా నిలిచిపోయి వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలే ఈ ఏడాది వర్షాకాలం వచ్చినా వాతా వరణం చల్లబడక వేసవిని తలపిస్తున్న ఎండలతో ఉదయం 10 దాటితే బయటకు రావాలంటేనే జనం బెంబేలెత్తు పోతున్నారు. ఇంట్లోనే సేద తీరుదామన్నా కరెంటు లేక నానా అవస్థలు పడుతున్నారు. గాలి లేక ఉక్క పోతలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనాలు ఫ్యానో, కూలరో వేసుకొని భానుడి తాపం నుంచి ఉపశమనం పొందాలనుకుంటే విద్యుత్తు కోతలతో ప్రజలను విసుగెత్తిస్తున్నారు. మెయిం టినెన్స్ డే అన్న పేరుతో ఐదు నుంచి ఆరు గంటల పాటు విద్యుత్తు కోతలు విధిస్తూనే మరోవైపు రోజు కొంత సమయం విద్యుత్ సరఫరా నిలిపేస్తుండడంతో ప్రజలు ఇళ్లలో కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది.

మాచర్ల పట్టణంలో విద్యుత్‌కు అంతరాయం కలగటానికి ప్రధానంగా చెట్లు కారణమవుతున్నాయి. పట్టణంలో మెయిన్ విద్యుత్ లైన్ల కింద భాగానే చెట్లు వుండటం వలన, అవి పెరిగి విద్యుత్ వైర్లుకు తాకుతూ గాలి, వర్షం వచ్చిన సమయంలో కరెంటు కోతలకు కారణమవుతున్నాయి. కొంచెం పెద్ద గాలి వీచినా, వర్షం పడినా వెంటనే కరెంటు సరఫరాను నిలిపివేయవలసి వస్తుంది. విద్యుత్ శాఖ ఉద్యోగులు విద్యుత్ వైర్లుకు తాకే చెట్ల కొమ్మలకు నరికివేసే పనులు చేస్తున్నారు. దాంతో గంటల తరపడి విద్యుత్ సరఫరాను నిలిపివేయాల్సివస్తుంది. విద్యుత్ వైర్లను తాకే చెట్లు కొమ్మలు కొట్టిన తరువాత తిరిగి నెలకో, రెండు నెలలకో చెట్టు పెరిగి సమస్య యథాస్థితికి చేరుకుంటుంది. దాదాపుగా పట్టణంలో రహదార్ల వెంబటి వున్న చెట్లు విద్యుత్ వైర్లు కిందనే ఉన్నాయి. చెట్లను పూర్తిగా తొలగిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదు. చెట్లును పూర్తిగా తొలిగిస్తే అసలే వేడి ప్రదేశమైన పట్టణం మరింత వేడి ఎక్కుతుంది. ప్రణాళిక బద్ధంగా విద్యుత్ వైర్లుకు దూరంగా చెట్లు పెంచి, తరువాత సమస్యగా వున్న చెట్లను పూర్తిగా తొలగిస్తే సమస్య పరిష్కారమవుతుంది. విద్యుత్ వైర్లు కింద చెట్లు పెంచకుండా పట్టణ ప్రజలు కూడా సహకరించాలి.

ఎందరినో విద్యావంతులుగా తీర్చినదిద్దిన సుబ్బరాయ శ్రేష్టి

68వ వర్ధంతి సభలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంత విద్యార్థులతో పాటు రాయలసీమ నుండి ఉత్తరాంధ్ర వరకు ఎందరో విద్యార్థులకు ఉత్తమ పౌరులుగా ఎస్ఎస్ఎన్ తీర్చిదిద్దిందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో కళాశాల వ్యవస్థాపకులు నాగ సరపు సుబ్బరాయ శ్రేష్టి 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ తాను ఇదే కళాశాల పూర్వ విద్యార్థినని సామాన్య రైతు కుటుంబంలో జన్మించి మూడు దశాబ్దాలుగా పల్నాడు పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందిస్తుస్తూ ప్రజా సేవపై మక్కువతో రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్, సెక్రటరీ, కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజాభివృద్ధి అవుతుందని తమ పెద్దలు 1950 లో



సుబ్బరాయ శ్రేష్టికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

కళాశాల స్థాపించారని నాటి నుండి నేటి వరకు అదే ఆశయ స్ఫూర్తితో కళాశాలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం సభకు హాజరైన ప్రతి ఒక్కరూ సుబ్బరాయ శ్రేష్టి కి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ఎస్ సుధీర్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. శ్రీనివాస సాయి, కమిటీ సభ్యులు బొలిశెట్టి రామమోహనరావు, కూనిశెట్టి లక్ష్మయ్య, వక్కలగడ్డ కోటేశ్వరరావు, బత్తుల వెంకట మురళీధరరావు, తాడేపల్లి వెంకట భావన్నారాయణ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరపతి సంఘాలకు త్రిసభ్య కమిటీలు ఎంపిక

నియామక పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నూతనంగా నియమితులైన కోపరేటివ్ సొసైటీ చైర్మన్‌లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని రైతులకు సకాలంలో సంఘాల సేవలు అందేలా తమ వంతు కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూచించారు. నరసరావుపేట జీడిసిసి బ్యాంక్ పరిధిలో నరసరావుపేట నియోజకవర్గంలోని తొమ్మిది ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార సంఘా (పిఏసిఎస్)లకు కూటమి ప్రభుత్వం ఛైర్మన్‌లతో కూడిన త్రిసభ్య కమిటీలను ఎంపిక చేసింది. నూతనంగా నియమితులైన చైర్మన్‌లకు, మెంబర్‌లకు నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో శనివారం నూతనంగా నియమితులైన కోపరేటివ్ సొసైటీ ఛైర్మన్‌లకు ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సహకార సంఘానికి చైర్మన్లు, మెంబర్లు వారధిగా వ్యవహరిస్తూ సకాలంలో వ్యవసాయ రుణాలు, ఎరువులు అందుబాటులో ఉన్న సేవలను సమర్థవంతంగా అందించాలన్నారు. అనంతరం ఎంపిక చేసిన చైర్మన్‌లను, సభ్యులను ఎమ్మెల్యే సత్కరించారు. లింగంగుంట్ల కోపరేటివ్



నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

సొసైటీ చైర్మన్‌గా రావిపాడు గ్రామానికి చెందిన కన్యధార రాజు, సభ్యులుగా నరసరావుపేట పట్టణానికి చెందిన ఎస్.జి బాషా, కేతిముక్కల అగ్రహారం గ్రామానికి చెందిన ఎస్.నవీన్, జొన్నలగడ్డ సొసైటీ చైర్మన్ ఎర్రం రాంబాబు, సభ్యులుగా దుగ్గి బాబురావు, ముప్పాళ్ల వెంకట నరసింహారావు, ఇక్కుర్రు సొసైటీ చైర్మన్‌గా అదే గ్రామానికి చెందిన కొల్లి వెంకటేశ్వర్లు,సభ్యులుగా చెరుకూరి కావేరి, కుంభా పోలయ్య, విప్పర్ల సొసైటీ చైర్మన్‌గా జల్లిపల్లి శేషమ్మ, సభ్యులుగా యామర్తి అంజలీదేవి, గంగవరపు శ్రీనివాసరెడ్డి, సంతగుడిపాడు సొసైటీ చైర్మన్‌గా పొనుగోటి శ్రీనివాసరావు సభ్యులుగా మోదుగుల కొండలు, కల్లూరి ఆంజనేయులు, బుచ్చిపాపన్నపాలెం సొసైటీ చైర్మన్‌గా సూరా బత్తుల రామారావు సభ్యులుగా మలే కొండారెడ్డి, బండారు పిచ్చమ్మ, రొంపిచర్ల కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా పల్లెల వెంకటరత్నారెడ్డి, సభ్యులుగా వీరవల్లి సుబ్బయ్య, ఇంటూరి రాజశేఖరరెడ్డి, అన్నవరం సొసైటీ చైర్మన్‌గా కుందేటి రామబ్రహ్మం, సభ్యులుగా కామినేని వెంకటరంగారావు, గుండపనేని కోటేశ్వరరావు, సుబ్బయ్యపాలెం కోపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా ఇంటూరి వెంకట ప్రసాద్, సభ్యులుగా పోనుగోటి పద్మజ, రోతు బ్రహ్మయ్య నియమితులయ్యారు. ఆయా కోపరేటివ్ సొసైటీ చైర్మన్‌లకు ఆయా గ్రామాల టిడిపి నాయకులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డ్ కమిటీ ఛైర్మన్ పూనాటి శ్రీనివాసరావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ బొడ్డపాటి పేరయ్య, టిడిపినాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి,అన్నవరం సొసైటీ మాజీ ఛైర్మన్ పచ్చవ కోటేశ్వరరావు, రొంపిచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ మొండితోక రాణి రామారావు,టిడిపి రొంపిచర్ల మండల అధ్యక్ష, కార్యదర్శిలు పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, టిడిపి నాయకులు నడిపినేని గిరిధర్, కుమ్మెత కోటిరెడ్డి, పులుకూరి జగ్గయ్య, మక్కెన ఆంజనేయులు, కొలికొండ కొండలు, తల్లపనేని నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆహారం వడ్డిస్తున్న డాక్టర్ కోడెల శివరామకృష్ణ

కోడెల ఛారిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

దివంగత డాక్టర్ కోడెల శివప్రసాదరావు పల్నాడు ప్రజల గుండెల్లో సుస్థిరంగా నిలిచి ఉంటారని నరసరావుపేట, సత్తెనపల్లి నియోజకవర్గాలలో చెరగని ముద్ర వేశారని కోడెల తనయుడు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ అన్నారు. నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివప్రసాదరావు హాస్పిటల్‌లో శనివారం డాక్టర్ కోడెల శివప్రసాదరావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్, డాక్టర్ కోడెల విగ్రహాలకు పూల మాల వేసి నివాళులర్పించి శిబిరాన్ని ప్రారంభించారు.వైద్య శిబిరంలో 864 మంది పేదలకు పరీక్షలు నిర్వహించగా సగం మందికిపైగా శస్త్ర చికిత్సలు అవసరం కాగా ట్రస్ట్ తరపున ఉచితంగా చేయిస్తామన్నారు. కళ్ళజోళ్ళు అవసర మైన వారికి ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.



హాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

హెపటైటిస్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం మరియు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ వారి సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లాలో హెచ్ఐవీ నివారణ కోసం పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు హై రిస్క్ ఉన్న వ్యక్తులకు హెపటైటిస్ బి, సి పరీక్షలు నిర్వహించి హెపటైటిస్ నెగటివ్‌గా తేలినవారికి వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ బెంజమిన్ మాట్లాడుతూ "హెచ్ఐవీతో పాటు ఇతర వైరల్ ఇన్ఫెక్షన్లను అరికట్టడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు," అని తెలిపారు. ఐసిటిసి కౌన్సిలర్ రవి మాట్లాడుతూ హెపటైటిస్ బి,సి పాజిటివ్ అయితే గుంటూరు జిజిహెచ్‌లో సమగ్రమైన చికిత్స సదుపాయం ఉందనీ, దీనికి వైరల్ లోడ్ పరీక్ష కూడా చేసి సంపూర్ణమైన చికిత్సను అందిస్తారని తెలియజేశారు. ఈనెల 11వ తేదీన నరసరావుపేట స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శనివారం హెపటైటిస్ బి, సి పరీక్షలు కమ్యూనిటీకి నిర్వహించారు. ఇందులో నెగటివ్ ఉన్నవారందరికీ వ్యాక్సిన్ వేస్తారని తెలియజేశారు. హాండ్స్ ఆఫ్ కంపాషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లీటర్ పాలకు రూ.10 బోనస్ ప్రకటించాలి



పాడి, పాల రైతులతో మాట్లాడుతున్న సాంబిరెడ్డి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

లీటర్ పాలకు పదిరూపాయల బోనస్ ప్రకటించాలని, 70 శాతం సబ్సిడీపై దాన, మేత, విత్తనాలు సరఫరాకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మలకా శివ సాంబిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఐతానగర్ ఎర్రబడి సెంటర్ వద్ద శనివారం పాల రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. పాల రైతుల సంఘం అధ్యక్షులు వెజెండ్ల తభిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంబిరెడ్డి మాట్లాడుతూ కేరళ, కర్నాటక, తమిళనాడు, తెలంగాణ ప్రభుత్వాలు పాడి రైతులకు 5 నుంచి 8 రూపాయలు బోనస్ ఇస్తూ పాల రైతులని ఆదుకుంటున్నాయని తెలిపారు. లీటరు పాలకు 4 రూపాయల బోనస్ ఇస్తామని గత ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం అయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాది గడిచినా పాల రైతులని పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రతి పాడి రైతులకు లీటరుకు 10 రూపాయలు బోనస్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తోట సరోజిని, తెనాలి సుశీల, మేరెమ్మ మాట్లాడుతూ కృష్ణా, బాపట్ల జిల్లాలకు వెళ్లి ఎకరా ఎండు గ్రాసం కోసం రూ. 20 వేలు వెచ్చిస్తున్నట్లు ఆవేదన చెందారు. పశువులు ధరలు చూస్తే లక్షల్లో ఉన్నాయని తెలిపారు. పశువుల మందులు ధరలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయన్నారు. సమావేశంలో కూచిపూడి శకుంతలను అధ్యక్షురాలిగా, వేజెండ్ల తబితను కార్యదర్శిగా, మాన్యం పద్మ ను ఉపాధ్యక్షురాలుగా, తెనాలి నిర్మల సహాయ కార్యదర్శిగా, ఎలమాటి మేరిమ్మ కోశాధికారిగా ఎన్నుకున్నట్లు సాంబిరెడ్డి తెలిపారు.



కమిషనర్, సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

పారిశుధ్యం నిర్వహణపై మంత్రి మనోహర్ అసహనం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలో అధ్వాన్నంగా ఉన్న పారిశుధ్య పరిస్థితులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మారీసుపేట, బాలాజీ రావు పేట ప్రాంతాలలో ఖాళీ స్థలాలతోపాటు, పారిశుధ్య నిర్వహణను శనివారం ఆయన పరిశీలించారు. కాలువలు శుభ్రం చేయడానికి వీలు లేకుండా కొంతమేర ఇళ్ల ముందు సైడ్ కాలువలపై ఫ్లోరింగ్ చేసి ఉండటంపై కమిషనర్ లక్ష్మీపతిరావును ప్రశ్నించారు. మురుగు కాలువలలో పారుదల నిలిచిపోవడం, వ్యర్థాలు పేరుకుపోవడం పై పబ్లిక్ హెల్త్ సిబ్బందిని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులు ఎంతమంది ఉన్నారు, ఏం చేస్తున్నారు, శానిటరీ డివిజన్లో కార్మికుల హాజరు శాతాన్ని కూడా పరిశీలిస్తానని, పారిశుధ్యం మెరుగుగా ఉండాలి అని పలుమార్లు హెచ్చరించినా కనీసం కాలువలలో పూడిక తీయక పోవడం ఏంటని ప్రశ్నించారు. ఉదయం పర్యటించిన ప్రాంతంలో సాయంత్రం తిరిగి పర్యటిస్తానని, ఆలోగా కచ్చితంగా పారిశుధ్యం మెరుగు పరచాలని కమిషనర్ను ఆదేశించారు. చెప్పిన విధంగానే మంత్రి సాయంత్రం ఆయా ప్రాంతాలలో పర్యటించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు.



స్లాబ్‌ను పగలగొట్టిన మున్సిపల్ సిబ్బంది

డ్రెయినేజి స్లాబ్ పగలగొట్టారు

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని బైపాస్ రోడ్డు పెట్రోల్ బంకు దగ్గర నుండి బకింగ్ హాం కాలువ వరకు నిర్మించిన డ్రెయినేజిపై స్లాబ్‌ను శనివారం మున్సిపల్ సిబ్బంది పగలగొట్టారు. గతంలో పట్టణ పౌరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, పి.మధు ఆధ్వర్యంలో డ్రెయినేజిపై స్లాబ్‌ను పగలగొట్టి మురుగు సక్రమంగా పారుదల ఏ విధంగా చూడాలని నాయకులు ఈ ప్రాంతంలో పర్యటించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్.కె.ఆలీమ్ భాషకు వినతిపత్రం అందజేశారు. అపార్ట్‌మెంట్ వాసులు పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం దగ్గరకు చేరుకొని తమ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ అధికారులు ఆదేశాలతో సిబ్బంది డ్రెయినేజిపై స్లాబ్‌ను పగలగొట్టి ఖానాలు ఏర్పాటు చేశారు. ఫుట్‌పాత్‌పై నడిచే వారికి ఇబ్బంది లేకుండా కానాల దగ్గర ఇనప గ్రిల్స్ కూడా ఏర్పాటు చేశారు. మురుగునీరు నిలపడకుండా కానాల ద్వారా చెత్తను బయటకు తీయటానికి ఇప్పుడు వీలు పడుతుంది. ఎప్పటికప్పుడు మురుగు నిలబడకుండా మున్సిపల్ అధికారులు తెగిన చర్యలు తీసుకోవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జరిగిన పనులను సంక్షేమ సంఘం పట్టణ కార్యదర్శి జె.శేషయ్య, డి.వి.భాస్కర్ రెడ్డి, సిహెచ్.శివరామిరెడ్డి, వై.బర్నబాస్, వెంకటేశ్వరరావు, శేషగిరిరావు పాల్గొన్నారు.

సజావుగా ఎఎన్‌యు దూరవిద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఆచార్య వెంకటేశ్వర్లు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (సి డి ఇ) ఆధ్వర్యంలో జరుగుతున్న యుజి, పీజీ, డిప్లమా కోర్సుల కు సంబంధించి పరీక్షల కేంద్రాలను దూర విద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు శనివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. గుంటూరు జిల్లా పరిధిలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా డిగ్రీ కాలేజ్ తాడికొండ, ప్రభల లక్ష్మీనారాయణ మెమోరియల్ డిగ్రీ కాలేజ్ తదితర పరీక్ష కేంద్రాలను ఆయన సందర్శించి తగు సూచనలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా 114 పరీక్షా కేంద్రాలలో జరుగుతున్న దూర విద్యా కేంద్రం పరీక్షలను సజావుగా నిర్వహించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా, పగడ్బందీగా నిర్వహించాలని ఆయా పరీక్ష కేంద్రాల అధికారులకు ఎప్పటికప్పుడు తగు సూచనలు అందిస్తున్నట్లు చెప్పారు. సెమిస్టర్ విధానంతో పాటు, వార్షిక, సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పరీక్షలు ఆగస్టు ఏడో తేదీ వరకు కొనసాగుతాయన్నారు.

ఏడో రోజుకు రాజధాని పారిశుధ్య కార్మికుల నిరసన



తుళ్లూరులో నినాదాలు చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల నిరసనలు కొనసాగుతున్నాయి. జీతాలు పెంచాలని, పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ కార్మికులు చేస్తున్న నిరసన కార్యక్రమాలు శనివారం నాటికి ఏడో రోజుకు చేరాయి. తుళ్లూరు, అనంతవరం, దొండపాడు, వెంకటపాలెం, కురగల్లు తదితర గ్రామాల్లో కార్మికులు పని విరామ సమయంలో నిరసన తెలిపారు.జీతాలు పెంచాలని, అమరావతి ఫెన్షన్ పునరుద్ధరించాలని నినాదాలు చేశారు. కార్మికుల నిరసనల నేపథ్యంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి శనివారం తుళ్లూరులో ప్రకటన విడుదల చేశారు. పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాలని, నిలిపివేసిన రాజధాని సామాజిక పెన్షన్ ను పునరుద్ధరిస్తామని కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరుతూ కార్మికులు నిరసన తెలుపుతున్నారని చెప్పారు. పెరుగుతున్న ధరల భారాలను మోయలేక, ఇస్తున్న జీతాలు చాలక పారిశుధ్య కార్మికుల కుటుంబాలు ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. కార్మికులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. జీతాలు చాలక కొందరు కార్మికులు పని మానివేయడంతో ఉన్న కార్మికుల మీదే పని భారం పడి అనారోగ్యాల పాలవుతున్నారని అన్నారు. రాజధాని అభివృద్ధి పనులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో జనాభా పెరుగుతుందని, దీనికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను కూడా పెంచాలని రవి కోరారు.

స్మార్ట్ మీటర్ బిగించటానికి వస్తే అడ్డుకోండి



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- తాడేపల్లి

మీ ఇంటికి రాగానే స్మార్ట్ మీటర్ బిగించడానికి వస్తే అడ్డుకోండి, ఇంటి పన్ను పెంచటానికి కొలతలు వేయడం వ్యతిరేకించండి అంటూ తాడేపల్లి పట్టణ పౌర సంక్షేమ సంఘం ముద్రించిన కరపత్రాలను శనివారం ముగ్గురు రోడ్డు, బోసు బొమ్మ సెంటర్ ప్రాంతాల్లో నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పౌర సంక్షేమ సంఘం నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, డివి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బాగున్న కరెంటు మీటర్ల స్థానంలో ఆదాని కంపెనీ స్మార్ట్ మీటర్ బిగించి ప్రజలపై భారాలు వేయటానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైందని విమర్శించారు. ప్రీ పెయిడ్ మీటర్ పేరుతో అదనపు భారం మోపబోతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. 10 సంవత్సరాల పాటు కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు దోచి పెట్టడమే స్మార్ట్ మీటర్ల బిగింపని దుయ్యబట్టారు. ఇంటి పనులు 15 శాతం పెంచబోతున్నారని హెచ్చరించారు. గతంలో అద్దె విలువను బట్టి ఇంటి పన్ను ఉండేదని, కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రస్తుతం ఆస్తి విలువ ఆధారిత పన్ను వేయాలని ఆదేశించిందని మండిపడ్డారు. వైసిపి, కూటమి ప్రభుత్వాలు కేంద్రానికి లొంగిపోయి ప్రజలపై భారాలు మోపటానికి సిద్ధమయ్యారని విమర్శించారు. వీటికి వ్యతిరేకంగా పట్టణ పౌరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నడిచే కార్యక్రమాలను జయప్రదం చేయాలని పట్టణ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దర్శనపు విజయ్ బాబు, కె.మేరీ, కోట బాబురావు, ఫిరోజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రోగాలకు హోమియో వైద్యంతో పరిష్కారం



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డీఎస్పీ జనార్ధనరావు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

దీర్ఘకాలిక రోగాలకు హోమియో వైద్యం శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెనాలి డీఎస్పీ బి.జనార్ధన రావు అన్నారు. స్థానిక గంగానమ్మపేట భవనంవారి వీధిలో సురక్ష హోమియో క్లినిక్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం బి.జనార్ధనరావు మాట్లాడుతూ హోమియో వైద్యంలో మాస్టర్ పట్టాపొంది స్వయంశక్తితో క్లినిక్‌ను ఏర్పాటుచేసిన డాక్టర్ అనిల్ రాజా కుమార్‌ను అభినందించారు. హోమియో వైద్యం దీర్ఘకాలిక రోగాలకు శాశ్వత పరిష్కారం చూపిస్తుందని అన్నారు. పుట్టిన ప్రాంతంలో వైద్య సేవలు అందించడానికి సురక్ష హోమియో క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతున్న రోగులకు ఎటువంటి దుష్ప్రభావాలు తలెత్తకుండా తమ క్లినిక్ ద్వారా శాశ్వత పరిష్కారం అందిస్తామని డాక్టర్ అనిల్ రాజా కుమార్ తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు హోమియో సేవలను సద్వినియోగ పరచుకోవాలన్నారు. కార్యక్రమంలో ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి యంద్రపాటి అశోక్ కుమార్, అడపా నాగేశ్వరరావు, కనపర్తి దాసు, కాకి దేవసహాయం, టి.నరేంద్ర, వీసా డేవిడ్ రాజ్ కుమార్, తుమాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పోలీసు సిబ్బందితో మాట్లాడుతున్న మంత్రి మనోహర్

శాంతిభద్రతలపై మంత్రి సమీక్ష

ప్రజాశక్తి - తెనాలి

నియోజకవర్గంలో శాంతిభద్రతలపై రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం క్యాంపు కార్యాలయంలో డిఎస్పి, పోలీసు సిబ్బందితో సమీక్ష జరిపారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల కౌన్సిలింగ్ తదితర అంశాలపై డిఎస్పి వి.జనార్ధనరావును అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణ వంటి అంశాలపై పోలీసులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో డిఎస్పితో పాటు సిఐలు వి.మల్లికార్జునరావు, రాముల నాయక్, ఎస్.రమేష్ బాబు, ఉమేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన అధ్యక్ష, కార్యదర్శులకు అభినందనలు తెలుపుతున్న సభ్యులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. బి.ఆర్.స్టేడియం వద్ద ఉన్న పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన అసోసియేషన్ సమావేశంలో నూతన అధ్యక్షులుగా ఎం.షరీఫ్, జనరల్ సెక్రెటరీగా డి.యల్ల మందరావు, కోశాధికారిగా రమాదేవి, అసోసియేట్ ప్రెసిడె ంట్‌గా ప్రభాకర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులుగా చలపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పల్నాడు జిల్లా నుండి వైస్‌ప్రెసి డెంట్‌గా ఎ.విజయ్‌కుమార్, జాయింట్ సెక్రెటరీగా పి.రమేష్ బాబు, బాపట్ల జిల్లా నుండి వైస్‌ప్రెసిడెంట్‌గా ఎ.దశరథ్ కుమార్‌ను, జాయింట్ సెక్రెటరీగా ప్రశాంత్‌బాబు ఎన్నికయ్యారు.



అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్

డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది కలసి వినుకొండ టౌన్‌లోని కృష్ణవేణి జూనియర్ కాలేజీ నందు విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా విద్యార్థులనుద్దేసించి ఉపన్యసించారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు చట్టపరమైన చర్యలు, శిక్షలు డ్రగ్స్ వ్యసనం నుండి ఎలా బయట పడాలనే విషయంపై మాట్లాడారు. గంజాయి, మాదకద్రవ్యాలు ఉన్నట్లు సమాచారం ఇస్తే తగిన నగదు బహుమతి ఇవ్వడంతో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రిన్సిపల్ ఆంజనేయులు, వైస్ ప్రిన్సి పాల్ ఎన్.సుబ్బారావు, ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.


3డి/4కె లాప్రోస్కోపీ విభాగాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మాతాశ్రీ హాస్పిటల్‌లో 3డి/4కె విభాగం ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులోని మాతాశ్రీ హాస్పిటల్‌లో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు 3డి/4కె లాప్రోస్కోపీ విభాగాన్ని ప్రారంభించారు. పల్నాడు జిల్లా ప్రజల కోసం నూతనంగా అందుబాటులో తీసుకువచ్చిన లాప్రోస్కోపీ ఎక్విప్‌మెంట్ పనితీరు గురించి మాతాశ్రీ అధినేత డాక్టర్ పి. రామచంద్రరెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. వీటిని అతి తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు వైద్యసేవలు అందించాలని ఎమ్మెల్యే చదలవాడ డాక్టర్లను కోరారు. మాజీమున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా, రంగిశెట్టి రామకృష్ణ, వాసిరెడ్డి రవి, ఏలూరి సుబ్బారెడ్డి, కూటమి నాయకులు, హాస్పిటల్‌వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలిగా తోట అంబిక

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలిగా తోట అంబిక నియమితుల య్యారు. టిడిపి నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ప్రముఖ న్యాయవాది బగ్గి నరసింహారావు ఆకుల హనుమంత రావు, జాన్‌బాబు దాసరి తిరుపతి రావు సత్కరించారు. ఆమె మాట్లా డుతూ నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలిగా నియమించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

నిత్యావసర వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలోని పరివర్తన బదిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నిత్యావసర వస్తువులు అందచేశారు. తెలంగాణ ఖమ్మం జిల్లా యెరుపాలెం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన షేర్‌లో విజన్ సంస్థ మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు శనివారం పంపిణీ చేశారు. వీటితో పాటు సీలింగ్ ఫ్యాన్లు, టేబుల్ ఫ్యాన్లు,మిక్సీలు, గ్రీజర్లు బ్యాగ్‌లు, బట్టలు, టిఫిన్ బాక్సులు అందచేశారు. సత్తెనపల్లి రూరల్ సర్కిల్ సిఐ పి.కిరణ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హా రయ్యారు. పోలీస్ సిబ్బంది రాఘవ రెడ్డి, రవీంద్ర, రాజేష్, వీరాంజనేయ రెడ్డి, యర్రంశెట్టి మల్లిఖార్జున పరివర్తన డైరెక్టర్ కిషోర్ బాబు, సిబ్బంది మేరీ, కుసుమ పాల్గొన్నారు.

అనుమతులు లేని రక్త పరీక్షా కేంద్రాలు

ఎక్కకా కానరాని ధరల పట్టిక - సిబ్బంది అర్హత పైనా అనుమానాలు

పూర్తిస్థాయిలో కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రక్త పరీక్షా కేంద్రాల్లో (ల్యాబ్స్) నిబంధనలు అమలు కాని పరిస్థితి నెలకొంది. ఆరోగ్యశాఖ అధికారులు పర్యవేక్షణ కొరపడడంతో ల్యాబ్ యాజమాసులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ జనం గగ్గోలు పెడుతున్నారు. ప్రజల రోగనిర్ధారణలో అత్యంత కీలకంగా ఉన్న రక్త పరీక్షా కేంద్రాల విషయంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం పై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో షుమారుగా 50 నుంచి 60 వరకు రక్తపరీక్షా కేంద్రాలు ఉన్నాయి.రక్త పరీక్షా కేంద్రాలపై సరైన పర్యవేక్షణ లేకుండా పోయిందని చెప్పొచ్చు. జ్వరం నుంచి శరీరంలో ఏసమస్య వచ్చినా రక్త పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించిన తర్వాతే డాక్టర్ల వైద్యం అందిస్తారు. రక్త పరీక్షా కేంద్రాల ఏర్పాటు, వాటి ఆమలుపై అనేక నిబంధనలు ఉన్నాయి. వాటిని రక్తపరీక్షా కేంద్రాల నిర్వాహకులు పట్టించుకోవటం లేదనే ఆరోపణలున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతి రక్తపరీక్షా కేంద్రం వద్ద ఏ టెస్టుకు ఎంత ఫీజు అనేది పట్టిక రూపంలో ఏర్పాటు చేయాలి. దాని ప్రకారమే రోగుల నుంచి డబ్బు వసూలు చేయాలి, పట్టణంతోపాటు, ఏ ఒక్క రక్త పరీక్షా కేంద్రం వద్ద ధరల పట్టిక కనిపించదు. ధరల పట్టికపై రోగులు అడిగినా సమాధానం చెప్పరు. ఒకే పరీక్షకు ఒకల్యాబ్లో ఒక రకంగా మరో ల్యాబ్లో మరో రకంగా ధర ఉంటోంది. షుగర్ నిర్ధారణ టెస్ట్‌కు ఒకచోటు రూ.20 తీసుకుంటే మరో ల్యాబ్లో రూ. 50, ఇంకో ల్యాబ్లో ఇంకోవిధంగా వసూలు చేస్తున్నారు. విటమిన్ డి, బి-12 వంటి పరీక్షలకు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. డెంగీ నిర్ధారణ పరీక్ష ప్రయివేటుగా చేసే అ వకాశం లేదు. కానీ స్థానిక వైద్యులతో కుమ్మక్కై డెంగ్యూ ఉందంటూ రోగులను భయపెడుతున్నారు. పలు ఆసుపత్రులతో రక్షపరీక్షాకు కేంద్రాల నిర్వాహకులు ఏకమవుతున్నారు. ప్రతి పరీక్షకు ఆయా ఆసుపత్రులకు పర్సంటేజ్ రూపంలో కమీషన్లు ల్యాబ్ నిర్వాహకులు ఇస్తుంటారు. ఈ కమీషన్ 40 నుంచి 50 శాతం వరకూ ఉంటుందని తెలుస్తోంది. కొరవడిన అధికారుల పర్యవేక్షణ....రక్త పరీక్షా కేంద్రాలను ఆరోగ్యశాఖ అధికారులు ప్రతి మూడు నెలలకు ఒక సారి తనిఖీలు చేయాలి. అసలు తనిఖీలు జరుగుతున్నాయా లేదా అన్న అనుమానాలు నెలకొన్నాయి. ఏదైనా సమస్య బయటపడినప్పుడు మాత్రం హడావడి చేయడం, తర్వాత వదిలేయడం ఆరోగ్యశాఖ అధికారులకు పరిపాటిగామారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఐదేళ్లకోసారీ రిజష్టర్ అయిన రక్తపరీక్షా కేంద్రాలకు సంబంధించి రెన్యువల్ చేయించుకోవాలి. నిబంధనలు ఎవరూ పాటించడం లేదు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రక్త పరీక్షా కేంద్రాలు చాలా ఉన్నట్లు జనాల్లో చర్చసాగుతోంది. ఒక పేరు మీద పరీక్షా కేంద్రం రిజస్టర్ చేస్తూ మరొకరు నిర్వహిస్తున్నట్లు సమాచారం. రక్తప రీక్షా కేంద్రాల నిర్వాహకులతో ఆరోగ్య శాఖలోని అధికారులు కుమ్మక్కై పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రక్తపరీక్షా కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది అర్హతలపైనా అనేక అనుమానాలున్నాయి. రక్త పరీక్షలు చేయాలంటే ఎంఎల్టికి సంబంధించిన డిప్లమో, బిఎస్సి ల్యాబ్ టెక్నీషియన్ వంటి కోర్సులు చదివిన వారు ఉండాలి. చాలా రక్త పరీక్షా కేంద్రాల్లో అర్హత లేనివారిని తక్కువ జీతాలకు నియమిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారుల తనిఖీలు లేకపోవడంతో ధరల పట్టిక నుంచి, సిబ్బంది నియామకం వరకూ రక్త పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించకపోతే రోగులు ముమ్ముందు ఆర్థికంగా మరిన్ని ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి - మాచర్ల

ప్రతి ఒక్కరు మొక్కలు నాటేందుకు స్వచ్ఛందంగా బాధ్యత తీసుకోవాలని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అన్నారు. స్థానిక ట్రస్ట్ సేవా ఆశ్రమ భవన ఆవరణలో శనివారం ఉదయం యోగ అనంతరం యోగా టీమ్ మొక్కలు నాటారు. గోవిందరెడ్డి మాట్లాడుతూ పర్యావరణం-పచ్చదనం కోసం ప్రతి ఒక్కరు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేదంటే ప్రస్తుతం మంచినీరు కోనుగోలు చేసినట్లు ఆక్సిజన్‌ని కూడ విరివిగా కోనుగోలు చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు.

ఎమ్మెల్యేకు 62 అర్జీలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో ప్రజావేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే చదలవాడ పాల్గొని, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 62 వినతిపత్రాలను అందుకున్నారు. ప్రజల నుంచి అందుకున్న అర్జీలను త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, వాసిరెడ్డి రవి, రంగిశెట్టి రామకష్ణ, తాళ్లూరి సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి

తహాశీల్దార్ జయశ్రీ

ప్రజాశక్తి - యడ్లపాడు



యడ్లపాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే హౌసింగ్ ఫర్ ఆల్ స్కీమ్‌లో భాగంగా ఇంటి నివేశ స్థలం లేని నిరుపేదలందరూ కూడా మీ గ్రామ సచివాలయం ద్వారా ఇంటిని వేశన స్థలము మంజూరు కై అర్జీని దాఖలు పరుచుకోవాల్సిందిగా తహశీల్దార్ విజయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జితోపాటు రేషన్ కార్డు, కుటుంబ సభ్యులందరి ఆధార్‌కార్డులు, పాస్పోర్ట్‌సైజ్ ఫోటోలను జతపరచవలసినదిగా పేర్కొన్నారు.


ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు

ఇంటింటి ప్రచారంలో టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుల, మత, రాజకీయాలకు అతీతంగా నరసరావుపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని చిన్నతురకపాలెం, గోనెపూడి గ్రామాలలో శుక్రవారం రాత్రి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు ఆయా గ్రామాల నాయకులు ఘనంగా ఆహ్వానించారు. ఇంటింటికి వెళ్లి ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ కరపత్రాలను అందించి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను వివరించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు తొలిఅడుగు పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు స్పష్టం చేశారు. పట్టణంలోని 22వ వార్డులో శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గడిచిన ఏడాది కూటమి పాలనపై ప్రజల నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వ పథకాలు అందినాయా, అందలేదా అని ఆరా తీసారు. వారికి ఉన్న అర్హతను బట్టి ప్రభుత్వం నుండి ఎలాంటి సాయం అందుతుందో వివరిస్తూ అందుకు తగిన ఆర్జీలను కూడ తయారు చేసి యాప్‌లో ఆప్ లోడ్ చేస్తున్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు స్వచ్ఛ అందినట్లు తెలిపారు. కూటమి పార్టీలు హామీ ఇచ్చిన మేరకు పెన్షన్ మొత్తాన్ని రూ 4వేలకు పెంచి అందజేస్తున్నట్లు తెలిపారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పథకం అమల్లోకి వచ్చినట్లు తెలిపారు. ప్రచా రంలో పట్టణ కార్యదర్శి బండ్ల శ్రీనివాసరావు, తమ్మిశెట్టి ఏడుకొండలు, డేరంగుల చెన్నకేశవులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -దుర్గి


ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని మాచర్ల మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం తెలుగు దేశం ఇంటింటికి తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మీద నమ్మకంతో ఇప్పటికే 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గతంలో జగన్ ప్రభుత్వం పేదవారి కోసం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను మూసివేసారని చంద్రబాబు ప్రభుత్వం రాగానే వెంటనే పేదలకు తక్కువ ధరకే భోజనాలు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. అడిగొప్పల ప్రజలు కొందరు సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, ఇళ్ల పట్టాల, సమస్యల గురించి మల్లికార్జునరావు దృష్టికి తీసుకెళ్లారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డితో సంప్ర దించి అడిగొప్పల్లోని సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకలుదాసు, మండల పార్టీ అధ్యక్షుడు జానకి రామయ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐ విజయ్‌కుమార్

మత్తుకు బానిసలు కావొద్దు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను పాడు చేసుకోవద్దని సత్తెనపల్లి ఎక్సైజ్ సీఐ పి.విజయ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. సత్తెనపల్లి పట్టణంలోని కృష్ణవేణి జూనియర్ కళాశాలలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. సిఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించారు. ఎక్సైజ్ ఎస్సై నాగలక్ష్మి విద్యార్థులచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎక్సైజ్‌సిబ్బంది ఖాజా, ఆనంద్, శివ పాల్గొన్నారు.


మృతదేహాన్ని మోసుకెళ్తున్న ఆదర్శ ఫౌండేషన్ సభ్యులు

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అనాథ శవానికి ఆదర్శ ఫౌండేషన్ అన్ని తానై అంత్యక్రియలు చేయడం జరిగింది గౌరవ అధ్యక్షులు పివి సురేష్ బాబు అధ్యక్షులు పూవ్వాడ క్రిష్ణ సభ్యులు నాగూర్ (సర్కార్) నాగార్జున (DJ) కామేపల్లి సురేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు.


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహాశీల్దార్

పోలింగ్ కేంద్రాల్లో తహాశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి - మాచర్ల

మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహశీ లార్ కిరణ్ కుమార్ శనివారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో కల్పించాల్సిన సదుపాయాలపై బిఎల్ఒలకు పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరా, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు.

మంగళగిరిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగేనా..?

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి, తాడేపల్లి పట్టణాలకు, రూరల్ గ్రామాలకు ఎన్నికల జరిగి సంవత్సరాలు పైబడింది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయోనని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. మంగళగిరి రూరల్ గ్రామాలకు, తాడేపల్లి రూరల్ గ్రామాలకు 2013 సంవత్సరం జూలైలో సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. 2014 మార్చిలో ఎంపీటీసీ, జడ్పిటిసిలకు ఎన్నికలు జరిగాయి. మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలకు 2014 మార్చిలో ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ఎన్నికలు జరగలేదు. 2021 మార్చి నెలలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ గా ఆనాటి వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రెండు మున్సిపాలిటీలు, 21 గ్రామాలను విలీనం చేస్తూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. 21 గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ కొన్ని గ్రామాల ప్రజలు కోర్టుకు వేశారు. పంచాయతీలు గానే ఉంచాలని వేయడం జరిగింది. ఇక అప్పటినుండి మంగళగిరి నియోజకవర్గంలో మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్నవారే ఏకచక్రాధిప్రతిగా పరిపాలన చేస్తూ వస్తున్నారు. 2019 నుండి 2024 వరకు వైసిపి ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ళ రామకఅష్ణారెడ్డి తన అనుచరులతో పరిపాలన చేయడం



జరిగింది. అధికార గణాంకాలు మొత్తాన్ని తన చుట్టూ తిప్పుకుంటూ పరిపాలన చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇక్కడ నుండి పోటీ చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ టిడిపి అధికారంలోకి వస్తే మరల మంగళగిరి, తాడేపల్లి మున్సిపాలిటీలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీలు ఎంపీటీసీలు ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పడం జరిగింది. అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటిన తర్వాత కూడా వాటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం మంగళగిరి నియోజకవర్గ పరిధిలో పరిపాలన అంతా మంగళగిరి ఎమ్మెల్యే, మంత్రి నారా లోకేష్ పిఏలను పెట్టుకుని పాలన కొనసాగిస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండడం లేదు. ఎమ్మెల్యే ని కలవాలంటేనే అదొక మహా యజ్ఞం లాగా ఉందని ఈ నియోజకవర్గ ప్రజలు భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఎవరు ఏ పని కావాలన్నా అధికారులు గానీ, ఇతరులు గాని టిడిపి కార్యాలయం వద్ద ప్రదక్షిణ చేయవలసిన పరిస్థితి దాపురించింది. ఈ పరిస్థితి ఎంతవరకు వెళ్లిందంటే టిడిపి నాయకులు చెప్పిన కార్యకర్తలకు పనిచేయాలని ఆ పనులు జరగడం లేదని ఆ పార్టీ నాయకులు వాపోతున్నట్లుగా సమాచారం. ఏ పని కావాలన్నా ఎమ్మెల్యే పిఏల దగ్గరకు వెళ్లాల్సిందే. స్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులు ఎన్నికలు జరగకపోవడంతో ఇక్కడ ఇబ్బందిగా ఉంది. ఒకరకంగా చెప్పాలంటే నియంత పాలన కొనసాగుతుందేమోనని కొంతమంది భావిస్తున్నట్లుగా తెలుస్తుంది. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తే వాళ్ళ అధికారాలను బట్టి ఇక్కడ ప్రజాప్రతినిధికి విలువ ఉండదేమోనని అనుమానంతో ఎన్నికల జోలికి పోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. అధికారం లేనప్పుడు ఒకలాగా, ఉన్నప్పుడు ఒకలాగా ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్నట్లుగా విమర్శలు వినవస్తున్నాయి. ఏది ఏమైనా ప్రజలకు పరిపాలన వాళ్ళ దగ్గరికి వెళ్లాలంటే స్థానిక సంస్థలకు ఎన్నికల నిర్వహిస్తేనే బాగుంటుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



దొండపాడులో నిర్వహించిన బాలల పార్లమెంట్

పిల్లల్లో నాయకత్వ లక్షణాలకు బాలల పార్లమెంట్ దోహదం

ప్రజాశక్తి - తుళ్లూరు

బాలల పార్లమెంట్‌లో పాల్గొనడం ద్వారా పిల్లలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటారని చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా అన్నారు. శనివారం గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంధ సంస్థ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బాలల పార్లమెంట్ దొండపాడులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. బాలల పార్లమెంట్లు పిల్లలకు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గనడానికి నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి వారి సమస్యలను వ్యక్తం చేయడానికి ఒక వేదికని ఆమె చెప్పారు. గ్రామాల్లో సమస్యలు ఎలా గుర్తించాలి.. గుర్తించిన సమస్యలపై ఎవరికి అర్జీ ఇవ్వాలి తదితర విషయాలపై పిల్లలకు నిర్వాహకులు అవగాహన కల్పించారు. మంగళగిరి, పెదకాకాని మండల చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కమ్యూనిటి మొబలైజర్ లుఎన్ నాగమణి, బి.విజయలక్ష్మి బాలల పార్లమెంట్ విధివిధానాలు, సమావేశాల నిర్వహణ గురించి బాలలకు వివరించారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సంస్థ సిబ్బంది అత్తోట పోతురాజు, బాల బాలికలు పాల్గొన్నారు.



ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న రాజకుమారి

మలబార్‌లో గోల్డ్, డైమండ్స్ ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ ప్రారంభం

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక రాధా మాధవ్ కళ్యాణమండపంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సంస్థ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ కమ్ సేల్స్ ను శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పాస్ట్ డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ అన్నవరపు రమాదేవి ప్రారంభించారు. రాయితీతో కూడిన అమ్మకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మార్కెటింగ్ మేనేజర్ సిహెచ్. గోపికిరణ్ మాట్లాడుతూ ప్రతి కొనుగోలుపై ప్రత్యేక ఆఫర్లు ఉన్నట్లు చెప్పారు. స్టోర్ మేనేజర్ ఎం.వినయ్ కుమార్, స్వాగత్ డిలైట్ రెస్టారెంట్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్ది రమణారావు, బలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్ అమరావతే లక్ష్యంగా గార్డెనర్లు పనిచేయాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిని పచ్చని తోరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా గార్డెనర్లు పనిచేయాలని అమరావతి అభివృద్ధి సంస్థ (ఎడిసి) ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్ధసారథి సూచించారు. అమరావతి గ్రీనింగ్ ప్రాజెక్టుల్లో పనిచేయడానికి 29 గ్రామాల నుంచి ఎంపిక చేయబడిన మహిళలకు రాష్ట్ర జీబీసీ ఆధ్వర్యంలో పచ్చదనంకు దోహదపడే మొక్కల పెంపకం,సంరక్షణ పై 21 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి శనివారం సచివాలయ ప్రాంగణంలోని సిఆర్‌డిఎ నర్సరీలోసర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీపార్ధసారథి మాట్లాడుతూ గ్రీన్ అమరావతిగా తీర్చిద్దడానికి మూడు లక్షల మొక్కలు అవసరమని చెప్పారు. శిక్షణ పూర్తిచేసుకున్న వాళ్ళు గ్రామాలలో చెట్లను గుర్తించి అధికారులకు తెలియ జేయాలన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా వినూత్న జాతుల వృక్షజాలాన్ని అమరావతి నగరంలో పెంచే విధంగా ప్రతి



శిక్షణ పొందిన గార్డెనర్లకు సర్టిఫికెట్‌లు ఇస్తున్న ఎడిసి ఛైర్‌పర్సన్ లక్ష్మీ పార్థసారధి

గార్డెనర్ కృషి చేయాలన్నారు. అనంతరం లక్ష్మీపార్ధసారథి శిక్షణ పూర్తిచేసుకున్న గార్డెనర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కె.వి. శ్రీనివాసులు, సిఆర్‌డిఎ హార్టికల్చర్ అడిషినల్ డైరెక్టర్ ఎం.హరిప్రసాద్, డిప్యూటీ డైరెక్టర్ బి.జాన్‌బెన్ని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వం ధ్యేయం :ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పేదవారి అభ్యున్నతి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నియోజక వర్గం పరిధిలోని గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ, గొర్ల వారి పాలెం, తోకవారిపాలెం, మల్లవరం, దాసుపాలెం, చిన్న పలకలూరు, తురకపాలెం,గ్రామాలలో ప్రత్తిపాడు శాసనసభ్యులు డా బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలవుతున్న కార్యక్రమాల్ని ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్తిపాడు నియోజక వర్గంలో తాగునీరు, రైతులకు సకాలంలో కాలువల ద్వారా నిరంతరం అందించామన్నారు. పొగాకు మార్కెట్ ద్వారా కొనుగోలు చేయటం, రైతులకు సకాలంలో ఎరువులు లాంటి రైతు అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తుందని వివరించారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకి 20




కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

వేల రూపాయలు అందజేయడం, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనింప చేయటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీల అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్

ప్రజాశక్తి - గుంటూరు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంజీవని అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ముగ్గురికి రూ.2 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా అందజేశారు. నియోజకవర్గంలోని ఊదా కార్తీక్ కుమార్‌రెడ్డి, ఏనుగంటి సుబ్బులు, పడాల మురళి అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. వైద్యానికి సంబంధించి అప్పులు కావడంతో తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే నసీర్‌ను సంప్రదించారు. వారి ఆర్థిక పరిస్థితులు పరిశీలించిన ఎమ్మెల్యే సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేయించారు.



బాధితులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ససీర్

సిఎం కార్యాలయం నుండి చెక్కులు రావటంతో వారికి అందచేశారు. ఇదా కార్తీక్ కుమార్‌రెడ్డికి రూ.52,786లు, ఏనుగంటి సుబ్బులుకు రూ.75,300లు, పడాల మురళికి రూ.70వేలు అందించారు.



దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

221వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు శనివారం నాటికి 221 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను కేసీవర్క్స్ యూనియన్ కార్యదర్శి కె.స్టీవెన్, సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, ఆదినారాయణ ప్రారంభించారు. దీక్షలలో మొలక శారద, వేము రిబ్కా, డి.సువర్ణకుమారి, డి.రమణమ్మ, ఎస్.దేవరాజులు కూర్చున్నారు. ఈ సందర్భంగా కె.స్టీవెన్ మాట్లాడుతూ కార్మికులకు పరిహారం చెల్లించకుండా ఫ్యాక్టరీ భూములలోకి ఎవరిని అడుగు పెట్టనీయం అని హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి దేనికైనా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బి.సూర్యప్రకాశరావు, వై.సాంబశివ రావు, ఎం.ఆశీర్వాదం, ఎలగపాటి యహోషువ, తుపాకుల నాగేశ్వరావు, హగ్గయ్య, నారదాస సుబ్బారావు, మరియు మహిళలు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న అధికారులు

డెంగీ, మలేరియాపై అవగాహన

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురు గల సంచార పేదలు నివాసాల్లో శనివారం దోమలు ద్వారా వ్యాపించే వ్యాధులు ముఖ్యంగా డెంగీ, మలేరియా, చికున్ గున్యా, మెదడువాపు వ్యాధుల వ్యాప్తికి దోమలే ప్రధాన శత్రువు అని సబ్ యూనిట్ ఆఫీసర్ సుధీర్ కుమారు అవగాహన కల్పించారు. దోమ పుట్ట గూడదు, కుట్టగూడదు అను దానిని వారికి తెలియజేశారు. హటాత్తుగా జ్వరం, నొప్పులు, కనుగ్రుడ్డు కధపలేని నొప్పి నీరసం, వాంతులు ఆపస్మారకస్థితికి చేరడం డెంగీ వ్యాధి లక్షణాలుగా గుర్తించవలసి ఉందన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ కె.శివశంకరరావు, హెల్త్ అసిస్టెంట్ జయరాజు, ఆశా కార్యకర్త రేణుక, ఉపాధ్యాయని ఆశ ప్రజలు పాల్గొన్నారు.



మార్కెట్ డైరెక్టర్ పద్మావతిని అభినందిస్తున్న టిడిపి నాయకులు

పద్మావతికి అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన భైరబోయిన పద్మావతిని శనివారం టిడిపి యాదవ సామాజిక వర్గం నాయకులు కలసి అభినందించారు. ఈ సందర్భంగా భైరబోయిన పద్మావతి, శ్రీనివాసరావు దంపతులను రాష్ట్ర టీడీపీ బీసీసెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, పార్టీ రూరల్ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, నాయకులు శాలువాలతో సత్కరించి, బొకే అందజేశారు. అనంతరం దానబోయిన, పల్లబోతుల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలా వెంకట నారాయణ, బత్తుల నాగరాజు, తోట కరుణ కుమార్, రుద్రు శ్రీనివాసరావు, చింకా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నూతన అధ్యక్ష, కార్యదర్శులు, ట్రస్ట్ సభ్యులు

ఎంజెఎం ట్రస్ట్ అధ్యక్షులుగా కె.ఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - గుంటూరు

ఎంజె మాణిక్యరావు మెమోరియల్ ట్రస్ట్ నూతన అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కార్యదర్శిగా ఆంధ్రా క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ మోసెస్ ఎన్నికయ్యారు. ట్రస్ట్ సమావేశం శనివారం స్థానిక ఏసీ కాలేజి ప్రాంగణంలో నిర్వహించారు. సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులను సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యారంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడటం, ఎయిడెడ్ విద్యాసంస్థలను పరిరక్షించుకోవడం, విద్యారంగంలో మార్పులను అధ్యయనం చేయడం ఎంజెఎం ట్రస్ట్ లక్ష్యాలని తెలిపారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సాహితీ ప్రియులు

ప్రహల్లాద భక్తి విజయం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి అంతర్జాతీయ సాంకేతిక విశ్వవిద్యాలయం, విశ్వనాథ సాహిత్య అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత రత్న త్యాగయ్య రచించిన ప్రహ్లాద భక్తి విజయం పుస్తకావిష్కరణ కార్యక్రమం వివిఐటి విశ్వవిద్యాలయంలో శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా వివిఐటి విశ్వవిద్యాలయం చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ హాజరు కాగా విశ్వనాథ సాహిత్య అకాడమీ అధ్యక్షులు సింహ కౌటిల్య చౌదరి, డేలైట్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ కోగంటి రఘుకృష్ణ, త్యాగరాజ సాంస్కృతిక సంఘం కార్యదర్శి నేతి విశ్వేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సాయి మంజీరా కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శించబడిన ప్రహ్లాద భక్తి విజయం విశేషంగా ఆకట్టుకుంది.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా



పోటీలకు ఎంపికైన శ్రీలక్ష్మి

జాతీయ స్థాయి ఫెన్సింగ్ (కత్తి యుద్ధం) పోటీలకు తమ స్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని బక్కా శ్రీలక్ష్మి అండర్ -12 శభర్ ఈవెంట్ లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆక్స్ ఫర్డ్ ఎడ్యుకేషనల్ సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్.రాజ గోపాల్ రెడ్డి(రాజారెడ్డి) శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నరసరావుపేట పట్టణం పల్నాడు రోడ్డు లోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో చిన్నారి శ్రీలక్ష్మిని అభినందించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నరసరావుపేట మండలం లోని రావిపాడు గ్రామానికి చెందిన విద్యార్థిని శ్రీలక్ష్మి విద్యలో రాణిస్తూనే ఫెన్సింగ్ క్రీడ పట్ల చిన్నారి ఆశక్తిని ఆ దిశగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గత నెల 29న జరిగిన 6వ రాష్ట్ర స్థాయి అండర్ 10, 12 కేటగిరిలలో జరిగిన ఫెన్సింగ్ పోటీలో ప్రతిభ చాటి బ్రాంజ్ మెడల్ సాధించిందన్నారు. త్వరలో మహారాష్ట్రలో జరగనున్న జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో కూడా ప్రతిభ చాటి పల్నాడు జిల్లాకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని శ్రీలక్ష్మిని స్కూల్ ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, రావిపాడు గ్రామ పెద్దలు అభినందించారు.

మలివిడత భూసమీకరణపై పునరాలోచన?

వీక్షణం

రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా రెండో విడత భూసమీకరణకి రైతుల నుంచి వ్యతిరేకత పెరుగుతోంది. దీంతో ప్రభుత్వం పునరాలోచన లో పడినట్లు తెలిసింది. అయితే రెండో విడత భూ సమీకరణ 44వేల ఎకరాల నుంచి 24000 ఎకరాల కి పరిమితం చేయాలని ప్రభుత్వం లోని ఉన్నత వర్గాలు ఆలోచిస్తున్నట్టు తెలిసింది. ప్రధానంగా తాడికొండ మండలాన్ని ప్రస్తుతానికి సమీకరణ నుంచి మినహాయించినట్లు సమాచారం. రైల్వే లైన్ ఏర్పాటు ఏర్పాటు చేసిన ప్పుడు అవసరమైన భూమిని భూ సేకరణ ద్వారా తీసుకోవాలని ఉన్నతాధికారులు సూచించారు. ప్రస్తుతానికి తుళ్లూరు మండలంలోని మూడు గ్రామాలు, అమరావతి మండలంలోని 10 గ్రామాలు, పెదకూరపాడు మండలంలోని రెండు గ్రామాలను మొత్తంగా 24000 ఎకరాలు సమీకరణకు ప్రభుత్వం మార్పులు చేసినట్టుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇటీవల 44000 ఎకరాలకు సమీకరణ చేయాలని జారీ చేసిన ఉత్తర్వులు ఇప్పటివరకు ఎటువంటి మార్పులు చేయలేదు. రైతుల నుంచి వ్యతిరేకత రావడం వల్ల తాత్కాలికంగా కొన్ని గ్రామాలను మినహాయించినట్లు చెప్తున్నారు. 2015 లో జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న భూముల ధరలకి ఇప్పుడు ఉన్న భూముల ధరలకి తీవ్ర వ్యత్యాసం ఉంది . రాజధాని 29 గ్రామాల్లో మెట్ట ప్రాంతాల్లో 10 ఏళ్ల క్రితం గరిష్టంగా రూ. 30లక్షల వరకు ఉండగా ప్రస్తుతం అమరావతి, తాడికొండ, పెదకాకాని మండలాల్లో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3కోట్ల వరకు పలుకుతున్నాయి. దీంతో ప్రస్తుతం ప్రభుత్వానికి భూములు ఇవ్వడానికి రైతులు సానుకూలంగా లేరు. ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీ కింద రిటనబుల్ ప్లాట్ లు తీసుకొని అమ్ముకోవడం కన్నా తామే ఎకరం పొలం లో వెంచర్లు వేసుకుంటే 3400గజాలు ప్లాట్ కింద వేసుకొని తామూ అమ్ముకోగలమని మెజారిటీ రైతులు చెబుతున్నారు. దీంతో రైతులలో వ్యతిరేకత వ్యక్తం అయిందన్న వార్తలతో ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయి పరిస్థితులను సీఎం చంద్రబాబు నాయుడు కు వివరించినట్టు సమాచారం. టిడిపి అనుకూల రైతులు కూడా రెండో విడత భూ సమీకరణ పై బిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. 10 ఏళ్ల క్రితం ఉన్న ధరలను ప్రామాణికంగా తీసుకొని అప్పటి ప్యాకేజి నీ ఇప్పుడు అమలు చేయటం సరికాదని రైతులు వాదిస్తున్నారు. పదేళ్ల క్రితం 29 గ్రామాల పరిధిలో తీసుకున్న రైతులకు ఇప్పటివరకు రిటర్న్ బుల్ ప్లాట్లు ఇవ్వలేదని, అభివృద్ధి చేసిన ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేదని ఈ పరిస్థితుల్లో ఇప్పుడు తాము భూములు ఇస్తే అభివఅద్ధి చేసిన ప్లాట్లు తమకు ఎప్పుడు ఇస్తారు. ప్రభుత్వానికి భూములు ఇచ్చి తాము సంవత్సరాల తరబడి కార్యాలయాలకు తిరగలేమని తమ భూముల తామే అమ్ముకుంటే తమకే ఎక్కువ మేలు జరుగుతుందని రైతులు చెప్తున్నారు. ఇప్పటికే అనేకమంది రైతులు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అంతర్గత అవగాహన చేసుకుని ఎగరం 2 నుంచి 3 కోట్ల రూపాయలకు విక్రయిస్తే కొంత నగదు రూపంలోనూ కొన్ని ప్లాట్లు రూపంలోనూ ఇచ్చేలా ఒప్పందాలు కూడా జరిగాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో ఆకస్మికంగా ప్రభుత్వం 44000 ఎకరాలను మలి విడత భూ సమీకరణకు తీసుకోవాలని నిర్ణయించడం ఆయా గ్రామాల్లోని రైతుల్లో విముఖత ప్రారంభమైంది. మలి విడత భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న వారిలో అన్ని పార్టీల వారు ఉన్నట్లు టిడిపి నాయకులు అంగీకరిస్తున్నారు. తాడికొండ మండలంలో భూ సమీకరణపై రైతుల వ్యతిరేకతతో గ్రామ సభలను అధికారులు రద్దు చేశారు. రోడ్డు పక్కన ఉన్నవారికి ఒకే ప్యాకేజీ లోపల ఉన్న వారికి ఒకే ప్యాకేజీ ఇవ్వటాన్ని నిజాయితీ రైతులు తప్పుపట్టారు. మలివిడత భూ సమీకరణ వల్ల రాజధాని ప్రాంతంలో ఇప్పటికే క్రయ విక్రయాలు నిలిచిపోయాయి. అంతేకాకుండా 44000 ఎకరాల భూ సమీకరణ ప్రకటనతో జిల్లావ్యాప్తంగా లావాదేవీలు మందగించాయి. 29 గ్రామాల పరిధిలో తొలి విడత భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన 54 వేల రిటన్ బుల్ ప్లాట్ల అప్పగింత ఇంకా ప్రారంభం కాలేదు. తాజా భూ సమీకరణతో రైతులకు కొత్తగా కేటాయించనున్న మరో 70 వేల రిటర్న్ బుల్ ప్లాట్ల అప్పగింతకి ఎన్ని ఏళ్ల సమయం పడుతుందో రైతులకు అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. నాలుగేళ్ల తర్వాత పరిపాలనలో ఏమైనా మార్పులు వస్తే తమ ఘోరంగా నష్టపోతామని రైతులు ఆందోళనలో ఉన్నారు.

(ఏ.వి.డి. శర్మ)

గ్రంథాలయాలను కాపాడుకోవాలి : మాజీ మంత్రి డొక్కా

ప్రజాశక్తి - గుంటూరు



మాట్లాడుతున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

ఏ జాతి ప్రగతి అయినా విజ్ఞానం మీదనే ఆధారపడి ఉంటుందని, అందుకే విజ్ఞాన నిధుల వంటి గ్రంథాలయాలను కాపాడుకోవాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంథాలయ పూర్వవికాస ఉద్యవేదిక ఆధ్వర్యంలో శనివారం మేథోమధనం పేరుతో నగరంలోని విభిన్న సామాజిక రంగాల ప్రముఖులు, సాహితీవేత్తలతో చర్చాగోష్టి నిర్వహించారు. అరసం జాతీయ అధ్యక్షుడు, కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయ వ్యవస్థ సజావుగా ఉన్నప్పుడే సమాజం వర్ధిల్లుతుందని ఈ విషయాన్ని ప్రభుత్వాలు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. వేదిక నిర్వాహకులు సిఎంను కలిసి గ్రంథాలయాల అభివృద్ధికి తగిన ప్రతిపాదనలు అందించాలని సూచించారు. విరసం పూర్వ అధ్యక్షులు సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలకు ప్రజల్ని చేర్చి, పుస్తక పఠనాసక్తి పెంచే విధానాలు ఏమిటో పరిశీలించాలన్నారు. నేడు ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ల కారణంగా ఎక్కడికీ వెళ్లకుండానే ఎవరికి కావాల్సిన పుస్తకాలు వారికి చేరువ అవుతున్నప్పుడు గ్రంథాలయాలను ఏ విధంగా కాపాడుకోవాలన్న అంశంమీద ఎక్కువ చర్చ జరగాలన్నారు. గ్రంథాలయాలకు ఆదరణ తగ్గిందని ప్రభుత్వాలు భావించటం సబబు కాదని, పెదనందిపాడులో 1910లో ఏర్పాటు చేసిన గ్రంథాలయం నేటికీ నిత్యం పౌరసేవలు అందిస్తుందని చెప్పారు. కాపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రానికి పొరుగన ఉన్న తమిళ, కన్నడ రాష్ట్రాలలో గ్రంథాలయాల పరిస్థితికి, మన రాష్ట్ర గ్రంథాలయాల పరిస్థితికి ఎంతో తేడా ఉందన్నారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ గ్రంథాలయాల పునర్వికాసానికి ప్రణాళికా బద్ధమైన ఆలోచనలను సూచించారు. డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాల సంఖ్య పెరగాలని, పల్లెల్లో కమ్యూనిటీ హాళ్ల పేరుతో ఉండే భవనాల్లో సాహిత్యం, పోటీ పరీక్షల పుస్తకాలు ఉంచితే అక్కడి విద్యార్థులకు ఉపయోగమని సూచించారు. పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు వరల్డ్‌క్లాస్ లైబ్రరీలను అమరావతిలో కడతామని మభ్యపెట్టడటం సరికాదని, ఇప్పటికే ఉన్న గ్రంథాల యాలలో చాలా భవనాలు కూలిపోయే స్థితికి చేరాయని ముందు వాటిని బాగు చేయించాలన్నారు. వేదిక రాష్ట్ర కన్వీనర్ వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో మేధామధనం చర్చాగోష్టిలు నిర్వహించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందిస్తామన్నారు. వేదిక సమన్వయకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ పాలకులకు భాష, గ్రంథాలయాలను చిన్నచూపు చూడటం విచారకరమన్నారు. కోట్లాది రూపాయలు గ్రంథాలయ సెస్సు రూపంలో వసూలవు తున్నా గ్రంథాలయాలకు ఖర్చు చెయ్యకపోవటం ప్రభుత్వ అలసత్వమేనన్నారు. ఈ అలసత్వంతో పుస్తక రచయితలు, ప్రచురణ కర్తలు నలిగి పోతున్నారని అన్నారు. అనువాదకలు కందిమళ్ల శివప్రసాద్, కథారచయిత కాట్రగడ్డ దయానంద్, నానా, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, మొహమ్మద్ అక్బర్, బాజీ మస్తాన్, ప్రొఫెసర్ ఎన్ వేణుగోపాల రావు, రచయిత పెనుమాక నాగేశ్వరరావు, పి.వి. మల్లికార్జునరావు, రచయితలు, సాహితీవేత్తలు పాల్గని ప్రసంగించారు.

ఘనంగా చలపతి ఫార్మసీ కాలేజి స్నాతకోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు



డిగ్రీలు అందుకున్న విద్యార్థులతో హరగోపాల్‌రెడ్డి, వై.వి.ఆంజనేయులు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి స్నాతకోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్, ఐసిఎఫ్ఏఐ ఫౌండేషన్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ అడ్వైజర్, ప్రొఫెసర్ వై.ఆర్.హరగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యలేని మనిషి పరిపూర్ణ వ్యక్తిగా అభివఅద్ధి చెందలేడని, విద్య వ్యక్తిత్వ వికాసానికి పునాది అని, అది లేకపోతే మనిషి ఆలోచనాశక్తి, నైపుణ్యాలు, సామాజిక బాధ్యతల పరంగా లోపభూయిష్టంగా మారతాడని అన్నారు. అలాగే సమాజంలో మార్పు, శాస్త్రీయ ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతులు అన్నీ కూడా పరిశోధన ఆధారంగా ఏర్పడతాయి. అభివఅద్ధి సాధించాలంటే, పరిశోధనకు ప్రాధాన్యతనివ్వాల్సిందే అని అన్నారు. ఇక విద్యలో సిద్ధాంతం కంటే ప్రయోగాత్మక పరిజ్ఞానానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉందని, సిద్ధాంతాలు దారి చూపిస్తే, ప్రయోగం ఆ దారిలో నడిచే పథికుడిని తయారు చేస్తుందని, విద్యార్థులు సూత్రాలకే పరిమితం కాకుండా వాటిని ఆచరణలోకి తీసుకువెళ్లే నైపుణ్యాలను అభివఅద్ధి చేసుకోవాలన్నారు. ఒత్తిడి మధ్యన సానుకూల దృష్టితో పని చేయగలవాడే నిజమైన విజేత అని చెప్పారు. గుంటూరు శ్రావణి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ పోసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల విజ్ఞానాభివృద్ధిని అభినందిస్తూ, ఫార్మసీ రంగంలో ఉన్న అవకాశాలు, బాధ్యతలు, సామాజిక బాధ్యతలపై స్పష్టతనిచ్చారు. సభలో కృష్ణ యూనివర్సిటీ విశ్రాంత రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ విశ్రాంత సిడిసి డీన్ ప్రొఫెసర్ పి.రామిరెడ్డి ప్రసంగించారు. కార్యక్రమానికి చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ వై.సుజిత్‌కుమార్ అధ్యక్షత వహించారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.